


www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 249 | బుధవారం 15, మే 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# 13 ఎంపీ సీట్లు 'హస్త'గతం!

- కంటోన్మెంట్‌లో 20 వేల మెజార్టీ సాధిస్తున్నాం
- బిజెపికి 210 సీట్లు కూడా దాటబోవు
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి



వార్త 8లో

# మోడీ నామినేషన్



- వరుసగా మూడోసారి ఇక్కడి నుంచే పోటీ
- కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా, సిఎం యోగి
- ఎన్డిఎ నుంచి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ హాజరు

సార్వత్రిక ఎన్నికల పోరులో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం తన సిటింగ్ నియోజకవర్గం వారణాసి నుంచి నామినేషన్ వేశారు. కీలక ఎన్డీఏ నేతలు వెంటరాగా.. ఉదయం జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. నామినేషన్ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.



వార్త 2లో



వార్త 2లో

# గులాబీ సైన్యంలో... గుండెల నిండా ఆత్మ విశ్వాసం : కేటీఆర్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

# 12 నుంచి 14 సీట్లు గెలుస్తాం...

**జయశంకర్ భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి :**

జిల్లాలోని కాటారం మండలం దన్వా డలో శ్రీ దత్తాత్రే య స్వామి ఆల యాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్స వం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడంతో తన జన్మదన్యమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేశారని అర్థ మవుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు12



నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ( చేసిన బస్సుయాత్ర, పాదయాత్రతో ఇం డియా కూటమి ప్రభు త్వం ఏర్పడబోతోందన్నారు. రాహు ల్ పోరాటాల ఫలితాలు.. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండి యా కూటమి ప్రజలు ఓట్ల ద్వారా చూపిస్తున్నారని తెలిపారు.

# విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే కోసం యత్నం: కోమటిరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి కోసం కేంద్రంతో చర్చిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియా తో తెలిపారు. హైదరాబాద్ లో సూపర్ గేమ్ ఛేంజర్ గా ఆర్ఆర్ఆర్ వచ్చిందన్నారు. దీంతో పాటు హైద రాబాద్ నుంచి విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే సాధన కోసం కూడా గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు ప్రయత్నించానని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు . హైదరాబాద్ నుంచి విజయవాడ ఒక ఎక్స్ ప్రెస్ హైవే పెట్టాలని.. ఒక గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు చేసే ప్రయత్నంలో ఉన్నట్టు తెలిపారు. అది మంజూరు అయితే హైదరాబాద్ నుంచి విజయవాడ ఎవ్వరూ ఎక్కరని తెలిపారు. దేశంలో హైదరాబాద్ ను రోల్ మోడల్ సిటీగా మార్చుతామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇంకా ఎన్నో అభివఅద్ధి చేయాల్సినవి ఉన్నాయని వెల్లడించారు. ప్రజల కోసమే కాంగ్రెస్ పని చేస్తుందని తెలిపారు.



# కవితకు మళ్లీ నిరాశ

## 20వ తేదీ వరకు కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ ఆశించిన బీఆర్ఎల్సీ కవి తకు మరోసారి నిరాశే ఎదురైంది. ఆమె బియిల్ ఇవ్వని కోర్టు కస్టడీని మాత్రం పొడగించింది. మంగళవారంతో జుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20 వ తేదీ వరకు పొడగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణ యం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం కీలక విచారణ జరిగింది. కవితకు మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ పొడగించాలని కోర్టును ఈడీ కోరింది. 8 వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేశామని ఈడీ తెలిపింది. దీంతో జుడీషియల్ కస్టడీని పొడగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకు ంది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ పరిగణ నలోకి తీసుకునే అంశంపై మే 20 న విచారణ జరుపుతామని రౌస్ అవెన్యూ కోర్టు పేర్కొంది.

# కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం ఖాయం

- గ్యారేజీ నుంచి కారు రావడం కష్టం
- ఎన్‌డిఎకు 400 సీట్లు పక్కా : లక్ష్మణ్

త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్ అన్నారు. కారు పని అయిపోయిందని విమర్శించారు. జాకీ పెట్టిన లేపినా కారు లేచే ప్రసక్తే లేదని చెప్పారు. భవిష్యత్ అంత బీజేపీ దేనని ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు.

వార్త 2లో





# బిజెపి లక్ష్మణ్ అతిగా ఊహించుకుంటున్నారు

- బిజెపి, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే తమతో టచ్‌లో ఉన్నారు
- మీడియా సమావేశంలో జగ్గారెడ్డి వ్యాఖ్య

వార్త 2లో

లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని.. ఎక్కడా అధికార దుర్వినియోగం జరగలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఓటర్లు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్నారని అన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది

- నామినేషన్స్ ఉపసంహరించుకున్న 11 మంది
- బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు
- ఈనెల 27న పోలింగ్
- 605 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 4.63లక్షల మంది పట్టభద్రులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి నియోజకవ ర్గ ఎన్నిక బరిలో 52మంది అభ్యర్థులు మిగిలారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన నామినే షన్ల ఉపసంహరణ గడువు నిన్న టితో ముగిసింది. కా గా, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు 63 మంది అ భ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, 11మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నా రు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 52మంది అభ్య ర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది .. ఇక ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుం చి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుం ది. బ్యాలెట్ పేపర్ ద్వారా ఈ ఎన్నికలు నిర్వహించను న్నారు. మొత్తం 605 పోలింగ్ కేంద్రాల్లో 4.63 లక్షల మంది ఓటర్లున్నారు. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. పట్టభద్రుల ఉపఎన్నికలో బీఆర్ఎస్ తరఫు న ఏనుగుల రాకేశ్, కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న, బీజేపీ తరఫున గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బరిలో నిలిచారు..

# గులాబీ సైన్యంలో... గుండెల నిండా ఆత్మ విశ్వాసం : కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు.

### కేసీఆర్ పోరు బాటతో కార్యకర్తల్లో ఉత్సాహం, జోష్..

కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

# కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం ఖాయం

### గ్యారేజీ నుంచి కారు రావడం కష్టం

### ఎన్‌డిఎకు 400 సీట్లు పక్కా : లక్ష్మణ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్ అన్నారు. కారు పని అయిపోయిందని విమర్శించారు. జాకీ పెట్టిన లేపినా కారు లేచే ప్రసక్తే లేదని చెప్పారు. భవిష్యత్ అంత బీజేపీ దేనని ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల కంటే ఎక్కువ సీట్లు బీజేపీకే వస్తాయని తెలిపారు. నాలుగు విడతల్లోనే బీజేపీ మెజారిటీ సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి పక్ష హోదా కూడా దక్కుతుందో లేదో చూడాలని కే. లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మండం లేదని రాష్టాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని లక్ష్మణ్ తెలిపారు. ఇకపోతే బీజేపీకి 370, ఎన్డీఏ కూటమికి 400 సీట్లు రాబోతున్నాయన్నార. కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలను, దేవళ్లపై పెట్టిన ఒట్టును ప్రజలు నమ్మలేదన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉంటే, హామీలు ఎలా అమలుచేస్తారని విమర్శించారు. హామీల అమలుకు ప్రతి ఏటా రూ. 2 లక్షల కోట్లు కావాలని వివరించారు. సీఎం రేవంత్ సైతం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి తీసుకెళ్తోందని ఘాటుగా స్పందించారు. ధరణి సమస్యల పరిష్కారానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. గ్యారేజ్ నుంచి కారు బయటకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కడమే గగనమని తెలిపారు. కాంగ్రెస్‌లో, బీఆర్ఎస్ విలీనం ఖాయమన్నారు. రెండు పార్టీలు బీజేపీ గెలుపును ఆపేందుకు యత్నించాయని ఆరోపించారు. కానీ తెలంగాణ ప్రజలు మోదీనామస్మరణ చేశారన్నారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం రేవంత్ సర్కారుకు ఆగస్ట్ సంక్షోభం తప్పదని హెచ్చరించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చుతుందన్న సీఎం రేవంత్ మాటలను ప్రజలు నమ్మలేదని చెప్పారు. హామీలు అమలుచేయకపోతే ప్రజలు కాదు, కాంగ్రెస్ నేతలే తిరగబడుతారని తెలిపారు.

# బిజెపి లక్ష్మణ్ అతిగా ఊహించుకుంటున్నారు

### బిజెపి, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే

### తమతో టచ్‌లో ఉన్నారు

### మీడియా సమావేశంలో జగ్గారెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని.. ఎక్కడా అధికార దుర్వినియోగం జరగలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఓటర్లు కూడా అధిక సంఖ్యలో తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్నారని అన్నారు. ఎన్ఇనకలు ప్రశాంత నిర్వహణకు తాము కూడా సహకరించామని అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో తాము అధికారంలో ఉన్నాం కదా అని ఎవరికి ఇబ్బంది కలిగేంచేలా ప్రవర్తించలేదని చెప్పారు. పోలీసులు వ్యవస్థని దుర్వినియోగం చేయలేదన్నారు. స్వేచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు జరిపించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం సక్సెస్ అయిందని తెలిపారు.బీజేపీ అవాస్తవాలు మాట్లాడుతోందన్నారు. తమ ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివరించారు. దేవుళ్లను అడ్డుపెట్టుకుని బీజేపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. 65 సీట్లు ఉన్న కాంగ్రెస్ ఎందుకు పడిపోతుందని బిజెపి నేత లక్ష్మణ్‌ను ఆయన ప్రశ్నించారు. లక్ష్మణ్ ప్రెస్ మీట్ ద్వారా కాంగ్రెస్ పార్టీపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పండితుడు లెక్క జాతకాలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఆగస్టులో కాంగ్రెస్ గవర్నమెంట్ సంక్షోభంలో పడుతుందని లక్ష్మణ్ ఎలా అన్నారని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తారు అనటంలో అర్థం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు తమ పథకాలతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ నాయకులు గందరగోళం అవుతూ ప్రజలను కూడా గందరగోళంలో పడేస్తున్నారని అన్నారు. హామీలు ఇచ్చి ఎగనామంపెట్టడంలో బీజేపీ నాయకులు దిట్టలని విమర్శలు గుప్పించారు. ప్రతివిషయంలో బీజేపీ నేతలు దేవుడిని అడ్డం పెట్లుకుని ప్రగల్భాలు పలుకుతారని విమర్శించారు. మోసం అంటే ఎలా ఉంటుందో కూడా కాంగ్రెస్‌కి తెలియదన్నారు. చెప్పిన పని ఇచ్చిన మాట చేయడం మాత్రమే కాంగ్రెస్ పార్టీకి తెలుసునని అన్నారు. ఎమ్మెల్యేలు మనసు మార్చుకుని రావటం వేరని.. విలీనం వేరని.. ఈ విషయంలో లక్ష్మణ్ రాంగ్ స్టేట్ మెంట్ ఇచ్చారని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి నుంచి ఒక 20 మంది.. బీజేపీ నుంచి ఒక 5 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని.. ఆ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అలా వస్తే తమకు 90 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని చెప్పారు. లక్ష్మణ్‌కి పొలిటికల్ చిప్ కారాబ్ అయినట్టు ఉందని ఎద్దేవా చేశారు. కొత్త చిప్ వేసుకొని రావలని... కావాలంటే దానికి అయ్యే ఖర్చు కాంగ్రెస్ పార్టీనే ఇస్తుందని జగ్గారెడ్డి సెటైర్లు గుప్పించారు.

# మోడీ నామినేషన్

### వరుసగా మూడోసారి ఇక్కడి నుంచే పోటీ

### కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా, సిఎం యోగి

### ఎన్డిఏ నుంచి చంద్రబాబు,

### పవన్ కళ్యాణ్ హాజరు





**వారణాసి, అక్షిత ప్రతినిధి :**

సార్వత్రిక ఎన్నికల పోరులో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం తన సిటింగ్ నియోజకవర్గం వారణాసి నుంచి నామినేషన్ వేశారు. కీలక ఎన్డీఏ నేతలు వెంటరాగా.. ఉదయం జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. నామినేషన్ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు మోదీ వెంట రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. దీనికి ముందు కాశీలోని దశాశ్వమేధ ఘాట్ వద్ద ప్రధాని పూజలు నిర్వహించారు. అక్కడే క్రూజ్ షిప్‌లో పర్యటించారు. కాలభైరవ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం యోగితో కలిసి మోదీ.. ఆరు కిలోమీటర్ల మేర భారీ రోడ్‌షో నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం కాశీ విశ్వనాథుడి ఆలయంలో పూజలు చేశారు. రాత్రి ఇక్కడే బస చేశారు. నామినేషన్ నిమిత్తం మోదీ పర్యటన ఏర్పాట్లను హోంశాఖ మంత్రి అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి వారణాసిలో ఉండి పనులను చక్కబెట్టారు. ఇక, ఈ రోజు ఉదయం మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశారు. కాశీతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఏడో విడతలో జూన్ ఒకటిన ఈ స్థానానికి పోలింగ్ జరగనుండగా.. నామినేషన్ దాఖలు చేయడానికి గడువు నేటితో ముగియనుంది. ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ శాఖ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే. మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా.. అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి లోక్ సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. వరసగా మూడోసారి ఇక్కడి నుంచి మోదీ బరిలోకి దిగారు. 2019, 2014లో కూడా వారణాసి నుంచి మోదీ పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. నామినేషన్ వేసిన తర్వాత రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో పార్టీ కార్యకర్తలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. వారణాసిలో లోక్‌సభ అభ్యర్థిగా మరోసారి పోటీచేస్తున్న నరేంద్ర మోదీ సోమవారం ఆరు కిలోమీటర్ల మేర పట్టణంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. విద్యా రంగ సంస్కర్త మదన్‌మోహన్ మాలవీయా విగ్రహానికి పూలమాల సమర్పించి యాత్రను ప్రారంభించారు. రోడ్‌షోలో ఆయన వెంట యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఉన్నారు. ప్రధానమంత్రికి ఆహ్వానం పలుకుతూ, కనీసం వంద చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటుచేశారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళలు రోడ్డుకు అటు ఇటు పెద్దఎత్తున గుమిగూడి రోడ్‌షోకు స్వాగతం పలికారు. నరేంద్రమోదీపై పూలవర్షం కురిపించారు.

# పల్నాడులో హింసాత్మక ఘటనలు దారుణం

### పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు

### ఇసికి ఫిర్యాదు చేసిన మంత్రి అంబటి



**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

: పల్నాడులో చాలా చోట్ల హింసాత్మక ఘటనలు జరిగాయని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గతంలో ఎన్నడూ జరగనంత అధ్వాన్నంగా పల్నాడులో ఎన్నికలు జరిగాయని తెలిపారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారని విమర్శించారు. పల్నాడులో హింసాత్మక ఘటనలపై ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు మంత్రి అంబటి రాంబాబు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభ్యర్థులను తిరగొద్దని చెబితే.. తాను వెళ్లిపోయాను.. కానీ తన ప్రత్యర్థి మాత్రం యధేచ్ఛగా తిరిగారన్నారు. నార్నేపాడు, దమ్మాలపాడు, చీమల మర్రి గ్రామాల్లోని ఆరు బూత్‌లలో బూత్ క్యాప్చరింగ్ జరిగిందన్నారు. ఈ ఆరు బూత్‌లలోని పీఓ రిపోర్ట్ కాకుండా వెబ్ కెమెరాలను పరిశీలించాలని కోరారు. ఈ ఆరు బూత్‌లలో రీ-పోలింగ్ నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. కొత్తగణెళిషం పాడు గ్రామంలో టీడీపీ దాడులు చేస్తోందని.. మగవాళ్లంతా ఊరు విడిచి వెళ్లిపోయారన్నారు. గుళ్లల్లో దాక్కున్న మహిళల మీద దాడులు చేస్తున్నారని తెలిపారు. వాళ్ల వద్దకు వెళ్తోన్న కాసు మహేష్, అనిల్ యాదవ్ వంటి వాళ్లపైనా దాడులు చేశారన్నారు. పల్నాడంతా అరాచకంగా ఉందని తెలిపారు. పల్నాడులో రఫ్ కల్చర్ ఉంటుందని.. కానీ ఈసారి ఇంత రఫ్‌గా ఎప్పుడు ఎన్నికలు జరగలేదన్నారు. నా రికమెండేషన్‌తో వేసిన ఎస్ఐ, సీఐలు ప్రత్యర్థులకు అమ్ముడుపోయారు.. ఎవరేం చేయగలరు..? పల్నాడు పుట్టిన తర్వాత ఇంతటి అరాచకం ఎప్పుడూ జరగలేదు. పల్నాడులో గతంలో కూడా గొడవలు జరిగిన చరిత్ర ఉంది గొడవలు జరగవని ఎప్పుడూ నేను చెప్పలేదని మంత్రి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో టీడీపీ నేతలు బోండా, బుద్దా వెంకన్న కారుపై దుంగలతో దాడి జరిగిన విషయాన్ని విలేకరులు ప్రస్తావించగా.. జరిగిన మాట వాస్తవమే అని మంత్రి అంగీకరించారు. గత ఎన్నికల్లో స్థానికేతరులు నియోజకవర్గంలో ఉంటే లాడ్జీల్లో కూడా వెతికి బయటకు పంపారని తెలిపారు. ఈసారి ఏంటో పల్నాడు మొత్తం ముఖ్యంగా సత్తెనపల్లిలో అంతా గుంటూరోల్లే ఉన్నారన్నారు. పోలీసులు వారిని ఎందుకు బయటకు పంపలేదని ప్రశ్నించారు. ఎందుకు పోలీసులు వారితో చేతులు కలిపారో అర్థం కావడం లేదన్నారు. గుంటూరు నుంచి రాడ్లు, కర్రలతో కారులో వచ్చినా ఎందుకు పోలీసులు వారిని అడ్డుకోలేదు అర్థం కావడం లేదని మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణికుల రాక

### పంతంగి టోల్‌గేట్ వద్ద భారీగా రద్దీ

### ఎల్బీనగర్-మియాపూర్ మధ్య మెట్రోకు తాకిడి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

విజయవాడ -హైదరాబాద్ రహదారిపై మరోమారు వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ సహా తెలంగాణ ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వెళ్లిన వారు తిరుగు ప్రయాణమయ్యారు. సోమవారం సాయంత్రం నుంచే వాహనాల రాక మొదలయ్యింది. ఈక్రమంలో మంగళవారం ఉదయం నుంచి వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. ఏపీలో ఓటింగ్ ముగియడంతో ఓటర్లు తమ వాహనాలలో తెలంగాణకు తిరుగు ప్రయాణం కావడంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం నుంచి ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ఓటు హక్కు వినియోగించుకుని ఏపీ నుంచి తిరిగివస్తున్న ఓటర్ల వాహనాలతో చౌటుప్పల్ పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏపీతోపాటు కోదాడ, ఖమ్మం నుంచి అధిక సంఖ్యలో ఓటర్లు తిరిగివస్తున్న హైదరాబాద్ బాట పట్టారు. ఆఫీసులు, పనులు, వ్యాపారాలు ఉండటంతో సొంతూళ్లకు వెళ్లిన వారు ఒకేసారి తిరుగు ప్రయాణం కావడంతో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా శనివారం, ఆదివారం హైదరాబాద్ నుంచి విజయవాడకు వాహనాలు క్యూ కట్టగా రహదారి కిక్కిరిసిపోయిన కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ కావడం తెలిసిందే. తాజాగా సైతం అదే పరిస్థితి కనిపిస్తోంది. దాంతో పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ఇదిలావుంటే హైదరాబాద్ మెట్రోకు కూడా తాకిడి పెరిగింది. హైదరాబాద్ మెట్రో రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లిన వారు తిరిగిరావడంతో మెట్రోలో రద్దీ పెరిగింది. ప్రధానంగా ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వైపు రైళ్లలో ఎక్కువ మంది ప్రయాణించారు. సాధారణంగా ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు మెట్రో సేవలు ప్రారంభమవుతాయి. కానీ, మంగళవారం 5.30 నుంచే రాకపోకలు మొదలయ్యాయి. రద్దీ దృష్ట్యా మరిన్ని ట్రిప్పులు నడిపే అవకాశముంది. ఈ రూట్లో రైళ్లన్నీ క్రిక్కిరిసి పోయాయి.

# బీహార్ మాజీ డిప్యూటి సుశీల్ కుమార్ మోడీ మృతి

### క్యాన్సర్‌కు చికిత్స

### పొందుతూ

### తుదిశ్వాస

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, రాజ్యసభ మాజీ ఎంపీ సుశీల్ కుమార్ మోదీ (72) కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన చికిత్స పొందుతూ న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని పార్టీ రాష్ట్ర యూనిట్ వెల్లడించింది. తనకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని, ఈసారి లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేనని సుశీల్ కుమార్ మోదీ గత నెలలో ప్రకటించారు. ఆ ప్రకటన వచ్చి రోజులు గడవక ముందే సుశీల్ కుమార్ మోదీ మరణించడం ఆ పార్టీని కలచివేస్తోంది. సుశీల్ కుమార్ మోదీ బీహార్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2005 నుంచి 2013 వరకూ బిహార్ ఉప ముఖ్యమంత్రిగానూ.. 2017 నుంచి 2020 వరకూ బిహార్ ఆర్థిక మంత్రిగా ఉన్నారు. అలాగే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడు కూడా పని చేశారు. సుశీల్ కుమార్ మోదీ మరణంపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్ర సంతాపం ప్రకటించారు. సుశీల్ కుమార్ మోదీ తన జీవితాన్ని బీహార్‌కు అంకితం చేశారన్నారు. బిహార్‌ను జంగిల్ రాజ్ నుంచి బయటకు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపించడంలో సుశీల్ మోదీ కృషి ఎంతో ఉపయోగపడిందని ట్విటర్‌లో పేర్కొన్నారు.

# డాక్టర్ బుర్రా రాములు హక్కుల సాధనకు కృషి చేద్దాం

**వరంగల్ , అక్షిత బ్యూరో:**



దేశంలో పెరుగుతున్న మతోన్మాద దాడుల పట్ల హక్కుల సంఘాల నాయకులుగా, కార్యకర్తలుగా ప్రశ్నించడమే కాక ప్రజలకు ఉండే హక్కులను కాపాడుకొనుటకు మనమంతా పనిచేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ ఉపాధ్యక్షుడు బాదావత్ రాజు టి పి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు మైసా శ్రీనివాస్ కడారి భోగేశ్వర్ వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ జర్నలిస్టు ఎస్.రవి ,న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు లు అన్నారు . మానవ హక్కుల వేదిక రథసారథి డాక్టర్ బుర్ర రాములు 13వ యాది సభ హెచ్ఆర్ఎఫ్ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు అధ్యక్షతన ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్లో జరిపారు . ముందుగా బుర్ర రాములు చిత్రపటానికి ఆయన సతీమణి బుర్ర స్వరూప తో పాటు హక్కుల సంఘాల నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఆయనను యాది చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ యాది సభకు హాజరైన నాయకులు మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ లు ప్రజల మధ్య మతపర వైశ్యామ్యాలు రెచ్చగొట్టి హిందూ ధర్మ సంస్కృతి పేరుతో మనువాదాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నదని అన్నారు మైనార్టీ మతస్తుల జాతుల దళిత ఆదివాసి ప్రజలపై దాడులకు ప్రేరేపించి చంపిస్తున్నదని వారు అన్నారు .బిజెపి ఆర్ఎస్ఎస్ ల నుండి రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకొనుటకు అందరం కలిసి పని చేయాలని వారు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు పాలకుర్తి సత్యనారాయణ యాదగిరి దిలీప్ పి శ్రీనివాస్ సాదు రాజేష్ లతోపాటు మహిళా సంఘం జిల్లా నాయకురాలు రత్నమాల ఐ ఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ నలిగంటి విజయపాల్, బి ఐలయ్య ప్రజా కళాకారులు బి కే , చంద్రమౌళి మైదం సంజీవ మరియు రాములు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఇతర ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

నిన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రత కోసం ఏర్పాటు చేసిన మూడు అంచల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఈవీఎంల భద్రత కోసం చేపట్టాల్సిన భద్రత చర్యలపై క్షేత్రస్థాయిలో వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్ష జరిపారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ 32వ డివిజన్ భరత్ నగర్ లోని మహిళా ప్రాంగణం లో పర్యావరణ పచ్చదనం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కాజీపరం దామోదర్ విచ్చేసి మాట్లాడుతూ సృష్టిలోని పర్యావరణం కలుషితం కాకుండా ఉండాలనీ మన వంతు బాధ్యత ఎంతో ముఖ్యమని కావున ప్రతి ఇంట్లో ఒక మొక్కను నాటాలనీ ఇతరులకు చెప్పాలనీ దానిలోని అవగాహనను తెలియపరచాలనీ మొక్కను నాటడం వలన మనమే కాకుండా మన తరతరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటూ వాతావరణం కలుషితం కాకుండా ఉంటూ మన ఆరోగ్యాలు కూడా బాగుంటాయని తెలియపరిచారు. మహిళలకు పర్యావరణ గురించి అవగాహన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ అధ్యక్షతన సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు కవిత లలితా మాధవి శ్రీజ హరిణి శ్వేతా కల్పన అపర్ణ దివ్య శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఈవీయం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లువా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. నిన్న వరంగల్ పార్లమెంట్కు జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఎనుమాముల మర్కెట్లో ఈవీయంలను భద్రపర్చిన స్ట్రాంగ్స్ రూంలను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పరీశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్స్ వద్ద భద్రత ఏర్పాట్ల సంబంధించి సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మూడంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పహారా



కాస్తున్నారు. ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచాం. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటుంది, సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది పోలీస్ కమిషనర్ తెలిపారు.పోలీస్ కమిషనర్ వెంట వెస్ట్జోన్ డిసిపి సీతారాం, అదనపు డిసిపిలు సురేష్కుమార్, సంజీవ్, ఏసిపిలు దేవేందర్, అనంతయ్య, ఇన్స్పెక్టర్లు పులిరమేష్, సతీష్, ఆర్.ఐ స్పర్జన్రాజ్ వున్నారు.

## ఖమ్మం పార్లమెంట్ సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లకు ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తి

### -ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లకు ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియను ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఖమ్మం పాలేరు వైరా మధిర సత్తుపల్లి కొత్తగూడెం అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఇవిఎం యంత్రాలను స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని తెలిపారు. ఇవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ తెలిపారు. ఇవిఎం లకు మూడంచెల పటిష్ట భద్రత కల్పించినట్లు ఆయన అన్నారు.సీఆర్పీఎఫ్ ఆర్మ్డ్ స్థానిక పోలీసులు భద్రతగా నిరంతరం 24%ఇ%7 కాపలా కాస్తారన్నారు. స్ట్రాంగ్ రూం కు అన్ని వైపులా సిసికెమెరాలు టెర్రస్ పై నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు.సిసి కెమెరాల ఫుటేజ్ లు చూడడానికి టెలివిజన్ లు ఏర్పాటుచేశామన్నారు. సిసి కెమెరాలు అంతరాయం లేకుండా పనిచేయుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.అభ్యర్థులు అభ్యర్థుల ఏజెంట్లు వచ్చి టెలివిజన్ లో సిసికెమెరాల పరిశీలించవచ్చని పాసులు ఉన్నవారు స్ట్రాంగ్ రూం ల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేసుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్ వేణుగోపాల్ ఎం. రాజేశ్వరి గణేష్ రాజేందర్ మధు తదితరులు పాల్గొన్నారు.

## నామ గెలుపు ఖాయం

**-ఖమ్మం ఓటర్లు చైతన్యవంతులు విజ్ఞులు**

**-నామ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారు**

**-విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతమైన వారు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేశారు.ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్ కే పడింది.తాను మంచి మెజార్టీతో గెలుస్తానన్న నమ్మకం విశ్వాసం ఉందని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో నామ మాట్లాడారు.ఏ గ్రామం వెళ్లినా కులమతాలకతీతంగా తనను ఆశీర్వదించి మద్దతుగా నిలిచారని చెప్పారు. కేసీఆర్ రోడ్డు షో సందర్భంగా కూడా భారీగా తరలి వచ్చారని చెప్పారు. ఓటు మాత్రం సైలెంట్ గా వేశారని పేర్కొన్నారు.ఈ ఆరు నెలల కాలంలో తాగు సాగు నీరు కరెంట్ కోతల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఖచ్చితంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్ కే పడిందని భావిస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా తమకు అనుకూలంగా మంచి ఫలితాలు వస్తాయనే గట్టి నమ్మకం ఉందని చెప్పారు. తన విజయం కోసం అహర్నిశలు రేయింబవళ్లు శ్రమించిన పార్టీ మాజీ ఎమ్మెల్యే లు ఇంచార్జ్ లు సీనియర్ నాయకులు జిల్లా మండల గ్రామ బూత్ స్థాయి నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులకు ప్రత్యేకించి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ మచ్చలేని నాయకుడని అత్యధిక మెజార్టీతో నామ గెలవ బోతున్నారని చెప్పారు. సామాజిక వర్గాలు పార్టీలకతీతంగా నామ కు ఓట్లు వేశారని ఆయన మంచి మెజార్టీతో గెలవబోతున్నారన్న నమ్మకం ఉందన్నారు.కేసీఆర్ మార్గదర్శకత్వంలో నామ విజయానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు సిబ్బందికి కూడా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తల్లో ఉత్తేజం నింపిన కేసీఆర్ హరీష్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఉప్పల వెంకట రమణ కూరాకుల నాగ భూషణం బిచ్చాల తిరు మలరావు పగడాల నాగరాజు ఆర్జేసీ కృష్ణ, బెల్లం వేణు గోపాల్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపియం కు ఓటు వేసి ఆదరించిన ప్రజలకు దన్యవాదాలు

### సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



సిపియం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి యండి జహాంగీర్ కు ఓట్లు వేసి నిజాయితీగా సిపియంను ఆదరించిన మండల ఓటర్లకు దన్యవాదాలు అని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలక పార్టీలు ఎన్నికల నియామవళికి విరుద్ధంగా మద్యం,డబ్బులు ప్రలోభాలు విపరీతంగా చూపినా వాటిని తిరస్కరించి నిత్యం ప్రజల కోసం ఉద్యమాలు నిర్వహించే సిపియం కు ఓటు వేసేందుకు సుదూర ప్రాంతాల నుండి వచ్చారన్నారు. ప్రజాస్వామ్యం బ్రతకాలంటే నిజాయితీపరులను ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలన్నారు. ప్రచార సమయంలో ప్రజల నుండి అనూహ్య స్పందనతో పాటు ప్రజా సమస్యలు కూడా తెలిసాయని వాటిపై ప్రజలను కూడగట్టి పోరాటం చెస్తామని అన్నారు.

## కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలి..మధుయాష్కి గౌడ్





**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకు డివిజన్ అధ్యక్షులు, పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం లోని 11 డివిజన్ల ఇన్చార్జిలు, డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశాన్ని మంగళవారం వనస్థలి పురంలోనినియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు ప్రారంభమైనప్పటి నుంచి పోలింగ్ ముగిసేంతవరకు కార్యకర్తలు అందరూ ఎంతో శ్రమించి పనిచేశారని పేర్కొని, వారందరికీ అభినందనలు తెలిపారు. పోలింగ్ ముగిసింది అన్న భావనతో నిర్లక్ష్యంగా ఉండకూడదని, అసలు ప్రక్రియ అంతా కౌంటింగ్ వరకు కొనసాగుతూ ఉంటుందన్నారు. కౌంటింగ్. ప్రక్రియకు సంబంధించిన ఏజెంట్ల నియామకం, వారికి పాసులు పొందడం, పోలీస్ వెరిఫికేషన్ తదితర ప్రక్రియ అంత డివిజన్ల ఇన్చార్జులు, అధ్యక్షులు పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిన్న జరిగిన పోలింగ్ సంబంధించిన ఓటింగ్ సరళి, కాంగ్రెస్ పార్టీకి విజయ అవకాశాలు తదితర అంశాలపై డివిజన్ అధ్యక్షులు ఇన్చార్జి ల నుంచి సమాచారం సేకరించారు. ఓటింగ్ శాతానికి సంబంధించిన 17 సి ఫామ్ ను వారి నుంచి కూడా సేకరించారు. ఎన్నికల చీఫ్ ఏజెంట్ చలకాని వెంకట్ యాదవ్ నాయకులు తులసి శ్రీనివాస్ మాట్లాడి.. కౌంటింగ్ సంబంధించి ఏజెంట్ల నియామకంతో పాటు చేపట్టాల్సిన ప్రక్రియను వివరించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్చార్జిలు వజీర్ ప్రకాష్ గౌడ్ , ఉప్పల శ్రీనివాస్ గుప్తా , కార్పొరేటర్ సుజాత నాయక్ , డివిజన్ల అధ్యక్షులు మకుటం సదాశివుడు, వేణుగోపాల్ యాదవ్, చెన్నగోని రవి, బుడ్డ సత్యనారాయణ, కిషోర్ గౌడ్, కుట్ల నర్సింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సాయుధబలగాల అధికారులను సత్కరించిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**


పార్లమెంట్ ఎన్నికల పురస్కరించుకొని ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించి తిరిగి స్వస్థలాలకు తిరిగి వెళ్ళుతున్న కేంద్ర సాయుధ బలగాలకు చెందిన అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధబలగాలు సమన్వయం కల్పి పనిచేయడం ద్వారా ఎలాంటి సంఘటన జరగకుండా పూర్తిస్థాయిలో ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎన్నికలు నిర్వహించబడ్డాయని. ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించడంలో బందోబస్తు విధులు నిర్వహించిన సిఆర్పిఎఫ్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందించారు. పోలీస్ కమిషనర్ సత్కరించివారిలో శ్రీమతి సనతోదేవి, సోమ్జిత్ భగత్, శరత్నాథ్, సంజయ్కుమార్, అనీష్, రాంనారయణ బిస్వాస్, రాంకుమార్ సా,బాధు, రాంచంద్ర సింగ్ వున్నారు. ఈ కార్యక్రమములో స్పెషల్ ఏసిపి జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్, పుల్యాల కిషన్ పాల్గోన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# ఉదారవాదపు సంక్షోభం



ప్రతీ రాజకీయ కార్యాచరణ ప్రక్రియా ఏదో ఒక ఒక రాజకీయ తాత్విక సిద్ధాంతం చూపే వెలుగులో కొనసాగుతూ వుంటుంది. ప్రత్యేకించి ప్రస్తుత ఆధునిక కాలంలో ప్రతీ రాజకీయ తాత్విక సిద్ధాంతమూ ప్రపంచంలో వ్యక్తం ఔతున్న ఆర్థిక ధోరణులను విశ్లేషిస్తుంది. ఆ విశ్లేషణ ఆధారంగా ఆ తాత్విక సిద్ధాంతం కొన్ని లక్ష్యాలను నిర్దేశిస్తుంది. ఆ లక్ష్యాలను సాధించడానికి పోరాడవలసి వుంటుంది. ఆ పోరాటాన్ని సంబంధిత రాజకీయ కార్యాచరణ ప్రక్రియ ద్వారా నిర్వహిస్తారు. అలా నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కష్టతరం కావచ్చు. కొన్ని పరిస్థితుల్లో చాలా కష్టం కూడా కావచ్చు. ఆ కష్టాలు ఆ రాజకీయ కార్యాచరణ ప్రక్రియకు ఆటంకంగా ఉంటాయి. కాని ఆ ఆటంకాలను బట్టి ఆ రాజకీయ తాత్విక సిద్ధాంతం సంక్షోభంలో పడింది అన్న నిర్ధారణకు రాలేము. ఒకానొక లక్ష్యాన్ని సాధించడంలో ఉండే కష్టాలను బట్టి ఆ సిద్ధాంతం సంక్షోభంలో ఉంది అని చెప్పలేం. ఆ రాజకీయ తాత్విక సిద్ధాంతంలోనే పరిష్కరించలేని అంతర్గత వైరుధ్యం తలెత్తినప్పుడు, ఆ వైరుధ్యాన్ని పరిష్కరించడం కోసం ఆ సిద్ధాంతం ప్రతిపాదించే మార్గం అదే సిద్ధాంతంలోని మరో అంశానికి భిన్నంగా ఉన్నప్పుడు మాత్రమే ఆ రాజకీయ తాత్విక సిద్ధాంతం సంక్షోభంలో ఉందని అంటాం.

మార్క్సిజం ముందుకు తెచ్చిన రాజకీయ తాత్విక సిద్ధాంతం నిర్దేశించిన సోషలిజం లక్ష్యాన్ని సాధించడం ప్రస్తుత పరిస్థితులలో మరింత కష్టతరంగా మారింది. వామపక్ష శక్తుల బలహీన పడ్డాయి. కాని ఈ ఆటంకాలను బట్టి మార్క్సిజం ఒక సిద్ధాంతంగా సంక్షోభంలో చిక్కుకుంది అని నిర్ధారించడానికి లేదు. కాని ఉదారవాదం అనే రాజకీయ సిద్ధాంతం మాత్రం ఒక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఉదారవాదం మానవ స్వేచ్ఛ అనే లక్ష్యాన్ని నిర్దేశించి దానిని సాధించడానికి మార్గాన్ని ప్రతిపాదించింది. కాని ఆ మానవ స్వేచ్ఛను ఉదారవాదం తనకు ప్రాణప్రదం అయిన ప్రస్తుత వ్యవస్థ కొనసాగుతుండగా సాధించడం అసాధ్యంగా పరిణమి ంచింది. ఈ ఆర్థిక వ్యవస్థ పరిణామం చెందే క్రమంలోనే తలెత్తిన ఈ వైరుధ్యానికి ఉదారవాదం దగ్గర సమాధానం ఏదీ లేదు. ఇదే ఉదారవాద సిద్ధాంతం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సిద్ధాంత సంక్షోభపు సారం.రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఆ కాలంలో బోల్షివిక్ విప్లవం విజయవంతం అయింది. దీనికి ప్రతిస్పందనగా ఆధునిక ఉదారవాదం ఒక సిద్ధాంతం గా ముందుకొచ్చింది. ఆ కాలంలో తలెత్తిన సంక్షోభాలకు గాని, భవిష్యత్తులో తలెత్తబోయే సంక్షోభాలకు గాని, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ పరిధిని దాటకుండానే ఏవిధంగా పరిష్కరించవచ్చునో మార్గం చూపిన సిద్ధాంతంగా ఈ ఆధునిక ఉదారవాదం ముందుకొచ్చింది. పాశ్చాత్య దేశాలలో ఉనికిలో ఉన్న ఉదార ప్రజాస్వామ్యం, పెట్టుబడిదారీ విధానం-ఈ రెండింటికీ తోడు రాజ్యం జోక్యం చేసుకుంటే అప్పుడు అది మానవ స్వేచ్ఛను సాధించగల అత్యుత్తమ చట్రం ఔతుంది అని అది విశ్వసించింది. పాశ్చాత్య దేశాలలో అమలౌతున్న ఉదార ప్రజాస్వామ్యంలోని వ్యవస్థలలో రాజ్యం అనేది ఒక 'వర్గ' రాజ్యంగా ఉండదని, అది ఒక సామాజిక హేతుబద్ధతను వ్యక్తం చేసే రూపంగా ఉంటుందని, మరే ఇతర సామాజిక వ్యవస్థలలో కన్నా ఇందులోనే ఆ హేతుబద్ధత బాగా వ్యక్తం ఔతుందని ఉదారవాదం భావించింది. అందుచేత అటువంటి ఉదారవాద ప్రజాస్వామ్య రాజ్య వ్యవస్థ దేశ ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోగులుగుతుందని, ఆ విధమైన జోక్యం ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థలో అప్రయత్నంగా దొర్లే లోపాలను అది సరి చేయగలుగుతుందని భావించింది. అంతేకాక, అటువంటి లోపాలు ఏవీ ఒకవేళ తలెత్తకపోయినా, సామాజిక హేతుబద్ధత కోరుకునే విధంగా అందుకు కట్టుబడి వ్యవహరించేలా పెట్టుబడిదారీ వ్యవస్థ ను కట్టడి చేయగలుగుతుందని భావించింది. ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవాడు జాన్ మేనార్డ్ కీన్స్. ఈ ఆంగ్లేయ ఆర్థికవేత్త ఈ సిద్ధాంతానికి నయా ఉదారవాదం అని నామకరణం చేశాడు. అంతకు ముందు కాలంలో ఉదారవాదం అనే సిద్ధాంతం ఉనికిలో ఉంది. ఆ పాత ఉదారవాదానికి ఈ కొత్త ఉదారవాదం భిన్నంగా ఉంటుంది. పాత ఉదారవాద సిద్ధాంతాలన్నీ ఆర్థిక వ్యవస్థలో రాజ్యం వీలైనంత పరిమితంగానే జోక్యం కల్పించుకోవాలని చెప్పాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఎప్పుడూ "దాదాపు పూర్తి స్థాయి"లో ఉపాధి కల్పన కల్పిస్తూ వుంటుందన్న పొరపాటు అభిప్రాయంతో ఆ పాత సిద్ధాంతాలు ఉండేవి.

ఉదారవాదపు ప్రస్తుత కొత్త రూపం ఎంతవరకూ సహేతుకమైనది అని గాని, ఈ వాదం పెట్టుబడిదారీ వ్యవస్థ చట్రం లోపల చెల్లుతుందా లేదా అన్నది కాని నేనిప్పుడు చర్చించబోవడం లేదు (నిజానికి ఈ నయా ఉదారవాదం ఇప్పుడు ఎంత మాత్రమూ చెల్లదు. ఎందుకంటే ఈ నయా ఉదారవాదం సామ్రాజ్యవాదం అనే ఒక పెట్టుబడిదారీ దశను ఏ మాత్రమూ పరిగణనలోకి తీసుకోలేదు, దానిని గుర్తించలేదు, ఊహించనూ లేదు.). కాని ద్రవ్య పెట్టుబడితో సహా పెట్టుబడి యావత్తూ ప్రపంచీకరించబడ్డాక ఈ సిద్ధాంతం ఏ మాత్రమూ చెల్లదు. నయా ఉదారవాదం ప్రకారం దేశ ఆర్థిక వ్యవస్థలో రాజ్యం జోక్యం చేసుకోవాలి. ఈ రాజ్యం ఎప్పుడూ జాతి రాజ్యంగానే ఉంటుంది. ఏ దేశానికి ఆ దేశం ఒక రాజ్య వ్యవస్థను కలిగి వుంటుంది. ఒకసారి ద్రవ్య పెట్టుబడి ప్రపంచీకరించబడిన తర్వాత ఈ పెట్టుబడి చెప్పినట్టు దానికి లోబడి ఆ యా జాతి రాజ్యాలు వ్యవహరించాలే తప్ప ఆ రాజ్యాల నియంత్రణకు ఈ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి లోబడి నడుచుకోదు. ఒకవేళ ఏ రాజ్యం అయినా నియంత్రించడానికి పూనుకుంటే, ద్రవ్య పెట్టుబడి అక్కడి నుంచి పలాయనం చిత్తగిస్తుంది. అందుచేత రాజ్యం ఇంకెంత మాత్రమూ సామాజిక హేతుబద్ధతకు ప్రతిరూపంగా వ్యవహరించలేదు.నయా ఉదారవాదం ప్రతిపాదించ బడినప్పుడు ఆ యా దేశాల పరిధుల్లోనే అక్కడి పెట్టుబడి కార్యకలాపా లు ప్రధానంగా కొనసాగేవి. కీన్స్ తన సిద్ధాంతాన్ని గురించి చర్చిస్తున్న కాలంలో ఈ విషయాన్నే ప్రత్యేకించి చెప్పేవాడు. కాని పెట్టుబడి ప్రపంచవ్యాప్తంగా సంచరించడం పెరిగాక ఈ ప్రాతిపదిక ఇంకెంత మాత్రమూ పనికిరాకుండా పోయింది.

# ఇవి బ్యాటరీ ధరలు భారం

## రాయల్ ఎన్‌ఫీల్డ్ ఎండి వెల్లడి

**న్యూఢిల్లీ :**

విద్యుత్ వాహనాల బ్యాటరీల ధరలు అధికంగా ఉన్నాయని రాయల్ ఎన్‌ఫీల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ్ లాల్ అన్నారు. విద్యుత్ మోటార్ సైకిల్ తయారీకి పెద్ద బ్యాటరీలు అవసరమవుతాయన్నారు. ప్రస్తుతం బ్యాటరీల పరిమాణం పరంగా పెద్దగా ఉన్నాయన్నారు. బరువు కూడా ఎక్కువగానే ఉన్నాయన్నారు. దీనివల్ల పెట్రోల్ ద్విచక్ర వాహనాలతో పోలిస్తే ఇవిల వ్యయం బాగా పెరుగుతుందని లాల్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 2025 నాటికి తమ తొలి విద్యుత్ మోటార్ సైకిల్‌ను తీసుకొస్తామని ఇది వరకే ప్రకటించినప్పటికీ.. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ మరింత ఆలస్యం కానుందన్నారు. ఇవి మోటార్ సైకిల్ తీసుకొచ్చే




ఆలోచన ఉన్నప్పటికీ తాము తొందరపడడం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ ఇవిలకు డిమాండ్ పెద్దగా లేదన్నారు. బ్యాటరీల బరువు తగ్గి, వాటి ధరలు అందుబాటులోకి వచ్చే వరకు ఆశించిన స్థాయిలో డిమాండ్ ఉండకపోవచ్చన్నారు. అయినప్పటికీ తాము సొంతంగా ఓ ఇవి మోటార్ సైకిల్‌ను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా స్పెయిన్‌కు చెందిన స్టార్క్ మోటార్ సైకిల్‌తో మరో ప్రాజెక్ట్‌పై పని చేస్తున్నామన్నారు.

# ద్రవ్యోల్బణంతో వంటిల్లుపై భారం..!

## శాఖహార భోజనం ప్రియం

## రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ వెల్లడి



**న్యూఢిల్లీ :**

దేశ వ్యాప్తంగా నిత్యావసరాల సరుకుల ధరలు పెరుగుతుండటంతో వంటిల్లుపై భారం పడుతుంది. భోజన వ్యయం పెరిగినట్లు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ డేటాను విడుదల చేసింది. ఆ వివరాల ప్రకారం.. ఈ ఏడాది ఏప్రిల్‌లో కుటుంబాల శాఖాహార భోజనం వ్యయం 8 శాతం పెరిగి రూ.27.4కు చేరింది. గతేడాది ఇదే నెలలో ప్లేట్ వ్యయం రూ.25.4గా ఉందని క్రిసిల్ తన రిపోర్ట్‌లో పేర్కొంది. మరోవైపు మాంసహారం భోజనం రేటు 4 శాతం తగ్గిందని తెలిపింది. కాగా.. ఉల్లిపాయలు, టమాటా, బంగాళదుంపలతో పాటు కూరగాయలు, పప్పుల ధరలు ఎగిసి పడటంతో శాఖహార భోజనం ఖర్చు పెరిగిందని తెలిపింది. చికెన్ ధరలు తగ్గడంతో నాన్‌వెజ్ భోజనం ఖర్చు తగ్గిందని పేర్కొంది. శాఖహారంలో రోటీ, ఉల్లిపాయ, టమాటో, బంగాళదుంప, అన్నం, పప్పు, పెరుగు, సలాడ్ ఉండగా.. మంసాహారం భోజనంలో ఇవే పదార్థాలుంటాయి. కేవలం పప్పు స్థానంలో మాంసం, గుడ్లను చేర్చి.. లెక్కిస్తుంది. ఇందులో నూనెలు, వంటగ్యాస్, మసాలాల వ్యయాలను పరిగణలోకి తీసుకుంటుంది. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన ఏప్రిల్‌లో బియ్యం, పప్పుల ధరలు వరుసగా 14 శాతం, 20 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు జీలకర్ర, మిరపకాయలు, వంట నూనెల ధరలు తగ్గాయి. కాగా.. ఈ ఏడాది మార్చి త్రైమాసికంలో మాంసహార ప్లేట్ వ్యయం 3 శాతం పెరిగిందని తెలిపింది. సమీప భవిష్యత్తులో కూరగాయల ధరలు మరింత పెరగొచ్చని క్రిసిల్ రీసెర్చ్ డైరెక్టర్ పుషన్ శర్మ పేర్కొన్నారు. 2023 నవంబర్ నుంచి శాఖహారం భోజన వ్యయం పెరుగుతుందన్నారు.

# విధుల్లోకి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సిబ్బంది

## 2 రోజుల్లో పూర్తిస్థాయి సర్వీసులు

**ముంబయి :**

ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తమ విమాన సేవలను క్రమంగా పునరుద్ధరిస్తోంది. రద్దయిన విమానాల సంఖ్య ఆదివారం నాటికి 20కి తగ్గింది. అనారోగ్య సెలవులపై వెళ్లి.. తమ నిరసన వ్యక్తం చేసిన క్యాబిన్ సిబ్బంది మొత్తం విధుల్లో చేరినట్లు కంపెనీ అధికారి ఒకరు వెల్లడించారు. మంగళవారం నాటికి పూర్తిస్థాయిలో విమానాలు నడుస్తాయని తెలిపారు.కంపెనీలో నిర్వహణ లోపాలు, కొంతమంది సిబ్బందిపై వివక్షను నిరసిస్తూ క్యాబిన్ సిబ్బందిలో దాదాపు 300 మంది సెలవుపై వెళ్లిన విషయం తెలిసిందే. దీంతో గతవారంలో చాలా విమాన సర్వీసులు రద్దయ్యాయి. అప్రమత్తమైన సంస్థ దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. వారితో సంప్రదింపులు జరపడంతోపాటు విధుల్లో చేరకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. సెలవుపై వెళ్లిన సిబ్బంది ఈ నెల 11 నాటికి పూర్తిగా విధుల్లో చేరారని ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ వెల్లడించింది. కంపెనీ షెడ్యూలింగ్ సాఫ్ట్‌వేర్‌లో లోపాల కారణంగా ఇంకా కొంత మంది సెలవుపై ఉన్నట్లు చూపిస్తోందని తెలిపింది.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

బిజినెస్..

# భారీ నష్టాల్లోంచి.. తుదకు లాభాలు..

## సెన్సెక్స్ 112 పాయింట్ల ర్యాలీ



**ముంబయి :**

కొనుగోళ్ల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 112 పాయింట్ల లాభంతో 72,776 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 49 పాయింట్లు రాణించి 22,104కు చేరింది. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం తర్వాత పుంజుకున్నాయి. ఉదయం 72,477 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై.. ఓ దశలో 71,866 కనిష్ఠాన్ని తాకింది. ఇంట్రాడే కనిష్ఠాల నుంచి సెన్సెక్స్ 910 పాయింట్ల మేర పుంజుకోవడం విశేషం. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి.

# జమాటోకు రూ.175 కోట్ల లాభాలు

**ముంబయి :**

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జమాటో 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.175 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.188 కోట్ల నష్టాలు చవి చూసింది. గడిచిన త్రైమాసికంలో సంస్థ ఫుడ్ డెలివరీ వ్యాపారం స్థూల ఆర్డర్ విలువ (జిఒవి) 28 శాతం పెరిగి రూ.8,439 కోట్లుగా నమోదయ్యింది. కాగా.. 2023-24లో మొత్తంగా రూ.351 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం 2022-23లో రూ.971 కోట్ల నష్టాలు నమోదు చేసింది. గడిచిన మార్చి త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ రూ.3,562 కోట్లకు చేరింది. 2022-23 ఇదే త్రైమాసికంలో రూ.2,056 కోట్లుగా ఉంది.

# వారణాసి చేరుకున్న చంద్రబాబు

## మోడీ నామినేషన్ కార్యక్రమానికి హాజరు

## ఎపిలో కూటమి గెలవబోతుందని ధీమా

## ఎన్‌డిఎకు 400 సీట్లు ఖాయమని వెల్లడి

**వారణాసి, అక్షిత ప్రతినిధి :**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నామినేషన్ ప్రక్రియకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఉదయం ప్రత్యేక విమానంలో వారణాసి చేరుకున్న ఆయన.. మోదీ మరోసారి ప్రధాని కావడం ఖాయం అన్నారు. ఏపీలో సార్వతిక ఎన్నికలు మే 13న ముగియడంతో ప్రస్తుతం మోదీకి మద్దతుగా నిలిచారు చంద్రబాబు. ప్రధాని మోదీ వారణాసిలో నామినేషన్ వేయనున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చారు. చంద్రబాబు నామినేషన్ ర్యాలీలో పాల్గొననున్నారు. దీంతో పాటూ ఏపీలో జరిగిన పోలింగ్ సరళిపై కూడా చర్చించే అవకాశం ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఈ క్రమంలోనే ఓ మీడియా ఇంటర్వ్యూలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో క్లీన్ స్వీప్ చేస్తాం అన్నారు. పోలింగ్ సరళి బాగా జరిగిందని పేర్కొన్నారు. ఏపీలో అధికారంలోకి వచ్చేది ఎన్డీయే ప్రభుత్వంమే అని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో పాటు కేంద్రంలో ఈసారి ఎన్డీఏ కూటమికి 400 సీట్లు పక్కాగా వస్తాయన్నారు. దేశవ్యాప్తంగా ఎన్డీఏ సత్తా చాటుతుందని చెప్పారు. మరోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ కొనసాగుతారని జోస్యం చెప్పారు. ఏపీలో బీజేపీతో పొత్తు పెట్టుకుని వెళ్లారు. ఈ క్రమంలోనే తాము అధికారంలోకి రావడం ఖాయమేనని, సోమవారం జరిగిన పోలింగ్ రాష్ట్రవ్యాప్తంగా తమకు పూర్తి అనుకూలంగా జరిగిందని, ఫలితాలు తమ కూటమికే ఏకపక్షంగా ఉండబోతున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పోలింగ్ సరళి మాకు పూర్తి సంతృప్తి కలిగించింది. మేం చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేయబోతున్నాం అని అన్నారు. ఎండను, రద్దీని లెక్కచేయకుండా మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి ప్రజలు వచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారు. నగరాలు, పట్టణాల్లో చదువుకున్నవారు ఓటింగ్‌కు రారన్న ప్రచారం నిజం కాదని ఇక్కడ తేలిపోయింది. ప్రత్యేకించి యువత ప్రతి పోలింగ్ కేంద్రంలో పెద్ద ఎత్తున కనిపించారు. ఎక్కడెక్కడో చదువుకుంటున్నవారు, ఉద్యోగాలు చేసుకుంటున్నవారు ఈసారి ఓట్లు వేసి తీరాలన్న పట్టుదలను ప్రదర్శించారు. ఇవన్నీ ప్రభుత్వ వ్యతిరేక వాతావరణాన్ని ప్రతిబింబించాయని పేర్కొన్నారు. వైసీపీ అరాచక పాలనకు భంగపడినవారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. కూటమి పార్టీల మధ్య ఓట్ల బదిలీ జరగదన్న వైసీపీ ఆశలు కూడా అడుగంటాయని, పూర్తి స్థాయిలో ఓట్ల బదిలీ జరిగిందని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్న కసి ప్రతి చోటా ఓటర్లలో కనిపించిందని చంద్రబాబు తెలిపారు. చంద్రబాబు మంగళవారం ఉదయం వారాణసీకి ప్రత్యేక విమానంలో వెళ్లారు. ఈసారి ఎన్నికల్లో ఆశ్చర్యకర ఫలితాలను అందరూ చూస్తారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి ఇకపై అన్నీ మంచిరోజులే' అని పేర్కొన్నారు. జగన్ అరాచక పాలనకు గుడ్‌బై చెప్పడానికి ప్రజలు ఎంతగా ఎదురు చూస్తున్నారో తెల్లవారుజాము నుంచే పో లింగ్ స్టేషన్ల ముందు ఏర్పడిన క్యూ లైన్లు ప్రపంచానికి చాటాయని వ్యాఖ్యానించారు.

# కాశీతో నా అనుబంధం ప్రత్యేకం

## ఎమోసనల్ వీడియో పోస్ట్ చేసిన మోడీ



**వారనాసి, అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల వేడి కొనసాగుతున్న క్రమంలో సోమవారం 4వ దశ ఎన్నికలు ముగిసాయి. సార్వత్రిక ఎన్నికల్లో భాగం మరో కీలక ఘట్టానికి తెర లేచింది. మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ వారణాశిలో నామినేషన్ వేసారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ ఎన్డీఏ కూటమిలోని పార్టీల అధినేతలకు ఆహ్వానం అందించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కూడా ఈ కార్యక్రమాని హాజరయ్యారు. మరికొన్ని గంటల్లో నామినేషన్ దాఖలు చేయనున్న క్రమంలో ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. వారణాసితో తనకు ఉన్న అనుబంధం గురించి వివరిస్తూ వీడియోను దేశ ప్రజలతో పంచుకున్నారు. ఈ వీడియోలో మోదీ తొలిసారి వారణాసిని ఎప్పుడు సందర్శించారు. ఎన్నికల ప్రచారాన్ని ఎలా ప్రారంభించారు. లాంటి వివరాలను పేర్కొన్నారు. ఇక బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారణాసి రూపురేఖలు ఎలా మారాయన్న విషయాన్ని ఇందులో సవివరంగా వివరించారు. ఇక వీడియోతో పాటు నరేంద్ర మోదీ.. 'కాశీతో నా అనుబంధం అద్భుతమైంది. సమగ్రమైంది, సాటిలేనిది. ఈ భావాన్ని మాటల్లో వ్యక్తీకరించలేను' అంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు.

# పల్నాడులో పోలీసుల ప్రేక్షకపాత్ర

## టిడిపికి కొమ్ము కాశారన్న అనిల్ యాదవ్

**నరసరావుపేటఅక్షిత ప్రతినిధి :**

పల్నాడులో టీడీపీ అరాచకాలకు తెగబడిందని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ మండిపడ్డారు. కొందరు పోలీసులు టీడీపీ అభ్యర్థుల్లా వ్యవహరించారు.. టీడీపీ దాడులపై మేం ఫోన్లు చేసినా పోలీసులు స్పందించలేదన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఓటమి అక్కసుతో టీడీపీ నేతలు దాడులకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు.మాచర్లలో టీడీపీ నేతలు విధ్వంసం సృష్టించారని.. పిన్నెల్లి, ఆయన కుమారుడిపై టీడీపీ నేతలు దాడి చేశారన్నారు. పోలింగ్ బూత్ లోపలికి వెళ్లి టీడీపీ నేతలు దాడులు చేశారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపిన గ్రామాలపై దాడులకు దిగారు. పల్నాడు ఎస్పీకి ఫోన్ చేసినా స్పందించలేదు పోలీసులు టీడీపీ కార్యకర్తల్లా పనిచేశారంటూ అనిల్ మండిపడ్డారు. ÷రిందరు అధికారులు టీడీపీకి కొమ్ము కాశారని గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు మాకు వ్యతిరేకంగా పనిచేశారు. నన్ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. టీడీపీ అభ్యర్థులకు ఈసీ రూల్స్ వర్తించవా?' అంటూ గోపిరెడ్డి ప్రశ్నించారు.



# పెరిగిన మామిడిపండ్ల ధరలు

## దిగుబడుల తగ్గాయంటున్న వ్యాపారులు



**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

మామిడిపండ్ల ధరలు బేజారెత్తిస్తున్నాయి. సీజన్ ఆరంభమై ఇప్పుడిప్పుడే మార్కెట్లోకి మామిడిపండ్ల రాక మొదలవడంతో డిమాండ్ ఏర్పడి ధరలు చుక్కలనంటుతున్నాయి. హైదరాబాద్‌లో బంగినపల్లి మామిడి పళ్లు కిలో కనీసం వందకు తక్కువగా అమ్మడంలేదు. దీనికితోడు ఎక్కడా పెద్దగా పండ్ల బండ్లు అమ్మకానికి రావడం లేదు. ఈ యేడు పంట దిగుబడులు తగ్గడం బంగినపల్లి, చెరకురసాలు, పందారకల్తీ.. ఇలా ఏ రకమైనా సరే ధర అందనంతగా ఉంది. విజయవాడ, కాకినాడ తదితర ప్రాంతాల్లో కాస్త పెద్దసైజువి బంగినపల్లి పరక రూ.500పైనే చెబుతున్నారు. బేరం ఆడితే రూ. 450కు ఇస్తున్నారు. చెరకురసాలు, పందార కల్తీ పరక రూ.350 వరకూ చెబుతున్నారు. దీంతో ధనికవర్గాలకు తప్ప సామాన్యులకు మామిడిపండ్లు ఇప్పట్లో దొరికే పరిస్థితి లేదు. రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డులోని మార్కెట్‌యార్డు వద్ద ప్రతి ఏటా మామిడిపండ్ల మార్కెట్ జరుగుతుంది. రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాలైన కోరుకొండ, నల్లగొండ, కోటి, గోకవరం, రంపయర్రంపాలెం, గంగంపాలెం, తిరుమలాయిపాలెం, జగ్గంపేట తదితర ప్రాంతాల నుంచి ఇక్కడకు మామిడిపండ్లు ఎక్కువగా తెస్తుంటారు. ఇక్కడ హోల్‌సేల్, రిటైల్‌గాను మామిడిపండ్లు విక్రయాలు జరుగుతుంటాయి. సైకిళ్లపై అమ్ముకునేవారు ఇక్కడి నుంచే కొనుగోలు చేస్తుంటారు. కొందరు చిరు వ్యాపారులు స్థానికంగా చిన్న చిన్న రాశులుగా పోసి మామిడిపండ్ల విక్రయాలు చేస్తుంటారు. అయితే హోల్‌సేల్ మార్కెట్‌లోనే ధరలు ఇలా మండిపోవడంతో మామిడిపండ్ల మామిడిప్రియులకు నిరాశ ఎదురవుతోంది. కొంతమంది మాత్రం ధర ఎలా ఉన్నా కనీసం పరక పండ్లయినా కొనుగోలు చేస్తున్నారు. మరో వారం, పది రోజులు పోతేనే కానీ ధరలు తగ్గే అవకాశం లేదని వ్యాపారులు చెబుతున్నారు. మామిడిపండ్ల సీజన్ ప్రారంభం కావాల్సి ఉండగా ఈ ఏడాది మే మొదటి వారంలోనే మార్కెట్లోకి మామిడిపండ్లు వచ్చాయి. తేనె మంచు విపరీతంగా కురవడంతో పూత మాడిపోయి దిగుబడులు తగ్గిపోయాయని మామిడి పండ్ల వ్యాపారులు చెబుతున్నారు. దీనివల్ల కూడా సీజన్ ఆలస్యమైనట్టు పేర్కొంటున్నారు. పూత మాడిపోయి దిగుబడి తగ్గడంతో ధరలు కూడా పెరిగాయని, మార్కెట్లోకి మామిడి పండ్లు ఎక్కువగా వస్తేనే ధరలు కాస్త తగ్గే అవకాశం ఉందని వీరు చెబుతున్నారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది ధరలు కొంచెం ఎక్కువగానే ఉంటాయని మామిడి పండ్ల వ్యాపారులు అన్నారు.

# ఇండియా,ఎన్డీఎ కూటమిలకు షాక్

## ప్రాంతీయ పార్టీలదే ఇక హవా

## బిఆర్ఎస్, వైకాపాలు కీలక భూమిక పోషిస్తాయి

## కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు తిరస్కరించారు

## బిఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పనిచేశారు

## కెసిఆర్ బస్సుయాత్రతో అనుకూలంగా పరిస్థితులు

## మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్

**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. ఇకపోతే ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్‌గా నడిపింది. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయన్నారు. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చిందన్నారు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్టు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు.. ఈ హామీలు నెరవేరలేదు. మంచినీళ్ల కోసం బిందెలు పట్టుకుని రో÷-డడెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదు. 4 వేల పెన్షన్ ఇవ్వలేదు. ఈ ఐదు నెలల కాలంలో కాంగ్రెస్‌కు తోడైంది ఏం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ పట్ల కూడా తెలంగాణ ప్రజలకు సానుకూలత లేదు. తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా ఏం అభివృద్ధి జరగలేదు. పెట్రోల్, డిజీల్, నిత్యావసర వస్తువుల ధరలు పిరం అయిన తర్వాత మోదీ మీద వ్యతిరేకత కనబడుతుంది. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను అర్థం చేసుకుని 17 నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాం. 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించి సామాజిక సమతూకాన్ని పాటించి, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేసిందని కేటీఆర్ తెలిపారు. బలమైన సీనియర్ నాయకులను పోటీలో పెట్టాం. కాంగ్రెస్ పార్టీ మాత్రం చివరి నిమిషంలో వచ్చిన పారాచూట్ లీడర్లకు సీట్లు కేటాయించింది. బీజేపీ అభ్యర్థులు ఆరేడుగురు, కాంగ్రెస్‌లో నలుగురు అభ్యర్థులు మా పార్టీ నుంచి పోయిన వారే ఉన్నారు. దీంతో ఆ పార్టీ అభ్యర్థుల పట్ల విముఖత కనబడింది. మా అభ్యర్థుల పట్ల ప్రజల్లో సానుకూలత కనబడింది. ఇవాళ రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటలు పట్టించే పరిస్థితి గులాబీ దండు తీసుకొచ్చింది. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు వ్యవహారం నడుస్తోంది. ఆరేడు సీట్లలో కాంగ్రెస్ పార్టీ బలహీనమైన నాయకులను పెట్టింది. కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి ఇలా ఆరేడు సీట్లలో డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించాడు. కిషన్ రెడ్డి కంటే ఎక్కువ రేవంత్ రెడ్డి కష్టపడ్డాడు అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటములు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.



# ఎన్నికల్లో పసుపు బోర్డుపైనే ప్రచారం

## గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిజామాబాద్‌లో గెలుపు తమదంటే తమదన్న భావనలో ముగ్గురు నేతలు ఉన్నారు. ఎవరికి వారే లెక్కలు వేసుకుంటున్నారు. రాత్రి 10 గంటల వరకు నిజామాబాద్‌లో 71.47 శాతం, జహీరాబాద్‌లో 72.48 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెరిగిన ఓటింగ్ శాతం ఎవరికి అనుకూలంగా మారనున్నదనే అంశంపై జోరుగా చర్చ సాగుతున్నది. జూన్ 4వ తేదీన ప్రజాతీర్పు వెలువడనున్నది. నిజామబాద్ జిల్లా ప్రచారంలో పసుపుబోర్డు అంశమే ప్రధాన ఎన్నికల ఎజెండాగా మారింది. ఈ ఎన్నికల్లో ముగ్గురు నేతలు ధీమాగా ఉన్నారు. గెలుపు తమదంటే తమదన్న రీతిలో ఉన్నారు. అయితే పసుపుబోర్డు ప్రకటించినా అది కార్యరూపం దాల్చలేదు. దాని పనితనం మొదలు కాలేదు. పసుపు రైతులకు మేలు జరగలేదు. పసుపుబోర్డు పేరుతో అర్వింద్ మోసం చేశారని కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లు తమ ప్రచారంలో ఎదురుదాడికి దిగారు. జీవన్ రెడ్డి, బాజిరెడ్డిలు ఇద్దరూ బిజెపి లక్ష్యంగా ప్రచారంల చేశారు. అయితే పెరిగిన ఓటువాతం ఎవరికి అనుకూలం అన్న చర్చ చేస్తున్నారు. ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల్లో జనం భారీగా తరలివచ్చి ఓటేశారు. తొలి రెండు గంటలు మందకొడిగా సాగిన పోలింగ్.. తొమ్మిది గంటల తర్వాత ఊపందుకుంది. సాయంత్రం వరకూ అదే రద్దీ కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం ఆరు దాటిన తర్వాత కూడా ఓటర్లు లైన్‌లో ఉండడంతో వారికి ఓటేసే అవకాశం కల్పించారు. మొత్తానికి చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ప్రధానంగా పల్లెల్లో ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల్లో జనం బారులు తీరగా, పట్టణ వాసులు సైతం ముందుకొచ్చారు. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి ఓటింగ్ శాతం పెరిగింది. చల్లబడ్డ వాతావరణం కూడా పోలింగ్ పెరగడానికి కారణమైంది. ఈ క్రమంలో జీవన్ రెడ్డి ప్రధానంగా గెలుపు తనదే అన్న ధీమాలో ఉన్నారు. మోడీ ఛరిష్మాతో గెలుపు బిజెపిదేనని అర్వింద్ అంటున్నారు. ప్రజలు కాంగ్రెస్, బిజెపిలతో విసిగి పోయారు కనుక మళ్లీ కెసిఆర్ కోసం తనకు ఓటేశారని బాజిరెడ్డి నమ్ముతున్నారు.

# ధాన్యం సేకరణలో మిల్లర్ల దోపిడీ వెంటనే అరికట్టాలన్న రైతుసంఘం

**ఖమ్మం,అక్షిత ప్రతినిధి :**

యాసంగి ధాన్యంలో మిల్లర్ల దోపిడీని నియంత్రించాలని తెలంగాణ రైతుసంఘం డిమాండ్ చేసింది. రైకొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఎదురవుతున్న ఇబ్బందులను పరిశీలించాలని కోరుతున్నారు. మంత్రి, ఎమ్మెల్యేలు కనీసం రెండురోజులు మిల్లుల వద్ద కూర్చోని ధాన్యం దిగుమతి వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని, మిల్లర్ల దోపిడీని నియంత్రించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. క్వింటా ఒక్కింటికి పదికిలోల ధాన్యం అక్రమ కటింగ్ చేస్తున్న మిల్లర్లను నియంత్రించాలని, ధాన్యం దిగుమతి చేసుకుంటున్న మిల్లుల వద్ద జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. యాసంగి సీజన్ వరిధాన్యం కొనుగోలు సందర్భంగా ఒక్క కేజీ కూడా మిల్లర్లు కటింగ్ లేకుండా రైతుల నుంచి ధాన్యం దిగుమతి చేసుకుంటారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు బాధ్యత తీసుకుంటామని చేసిన ప్రకటనలు ఆచరణలో మచ్చుకు కూడా కన్పించటం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తేమశాతం పరిశీలించి అధికారులు ధ్రువీకరణ చేసిన తర్వాత రైతుకు ఎగుమతి, దిగుమతితో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ప్రకటించినప్పటికీ మిల్లర్లు మాత్రం క్వింటా ఒక్కింటికి పదికిలోల కటింగ్ అంగీకరించిన రైతుల ధాన్యాన్ని మాత్రమే దిగుమతి చేసుకొనేందుకు ముందుకొస్తున్నారని ఆక్షేపించారు.

# సమస్యలపై సింగరేణి కార్మికుల్లో ఆశలు కోల్ ఇండియా జీతాల కోసం డిమాండ్

**రామగుండం, అక్షిత ప్రతినిధి :**

సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహి స్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయవనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్తాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది.ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.

# ముందు జాగ్రత్తలలే మేలు

## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన ముఖ్యం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు. అధిక విద్యుత్తు వాడుతున్న పరిశ్రమలు వందల్లోనే ఉన్నాయి. వేసవిలో పరిశ్రమల్లో అజాగ్రత్త వహిస్తే భారీగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడితే ప్రమాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అగ్నిమాపక అధికారులు అన్నారు. ఈ వేసవిలో ఆయా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన వస్తువులు, రసాయనాలు, త్వరగా మండే స్వభావం ఉన్న పరిశ్రమలు తప్పని సరిగా జనావాసాలకు దూరంగా పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రమే స్థాపించాలి. పరిశ్రమల్లో యంత్రాలకు, సరకు, ముడి సరకు నిల్వలను వేర్వేరు గదుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు అగ్ని కీలలు పరిశ్రమ మొత్తం వ్యాపించక ముందే పొగను గుర్తించి హెచ్చరించే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. నిప్పును గుర్తించగానే ఇతర కార్మికులను హెచ్చరించేందుకు అలారం అందుబాటులో ఉంది. పరిశ్రమలో కప్పుల నుంచి నీటి జల్లులు కురిపించే పరికరాలు లభిస్తున్నాయి. వీటితో పాటు అత్యాధునిక సాంకేతిక సాధనాలతో ప్రమాదాలను అరికట్టవచ్చిన అన్నారు. ఆయా పరిశ్రమలు లేదా సంస్థలు ఎండా కాలంలో ప్రమాదాల నివారణకు తగినంత నీరు, అగ్నిమాపక సాధనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

# ఉపాధి కోసం వలసబాట

## పట్టణాల్లో భవన కార్మిక కూలీలుగా జీవనం

## హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరీ

**విజయనగరం, అక్షిత ప్రతినిధి :**

జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలసపోయాయి. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు ఇప్పుడు కరోనా దెబ్బతీ మళ్లీ సొంతూళ్లకు రావడం పెరుగుతున్నాయి. వీరు ఇప్పుడు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. గతేడాది ఇలాగే వెళ్లిన వారు తిరిగి ఊళ్లకు చేరారు. మధ్యలో మళ్లీ ఉపాధి కోసం పట్టణాలకు చేరారు. తిరిగి సెకండ్‌వేవ్‌తో ఇప్పుడు సొంతూళ్లకు చేరుతున్న వారు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. హామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేసేవారు. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాల్లో విజయనగరం ఒకటి. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవు తున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్‌ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మికకుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. అయితే కరోనా ఇప్పుడు వారి జీవితాల్లో తీరని వేదన మిగిల్చింది. పనులున్న చోట కరోనా కారణంగా లాక్‌డౌపన్‌లు, కర్ఫ్యూలతో తిరిగి ఊళ్లకు చేరుతున్నారు. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాథలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. విజయనగరం జిల్లాలోని ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాథలు వినిపిస్తారు. ఊరిలో వృత్తి పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం గ్రామంలో ఆనవాయితీ. ఉపాదిహామీ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి కూడా కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో రోజురోజుకీ వలసలు పెరుగుతున్నాయి. ఎక్కువమంది గ్రామంలో పని దొరక్క వలస పోతున్నారు.

# కాల్వల నిర్వహణపై దృష్టి పెట్టండి

## ఐదేళ్లుగా పూడికతో పేరుకుపోయిన కాల్వలు

## జనసేనాని పవన్ కళ్యాణ్ డిమాండ్



**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

గత ఐదేళ్లుగా అధ్వాన్నంగా తయారైన కాలువల నిర్వహణను తక్షణమే చేపట్టాలని జనసేన డిమాండ్ చేసింది. యుద్ధ ప్రాతిపదికన కాలువలకు మరమ్మతులు చేపట్టాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాలువల నిర్వహణ పనులపై గత అయిదేళ్లుగా దృష్టిపెట్టలేదని విమర్శించారు. సాగు నీటి అవసరాలు తీర్చే కాలువలు, వాటికి సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలకు అవసరమైన నిర్వహణ, మరమ్మతులు వేసవి సమయంలో చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల హడావిడి ముగిసిన తరుణంలో మధ్యంతర ప్రభుత్వం ఈ అంశంపై జలవనరుల శాఖతో సమీక్షించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు కాలువలకు సంబంధించిన నిర్వహణ పనులపై దృష్టి సారించాలని జనసేనాని తెలిపారు. రాష్ట్రంలో ఏ పంట కాలువ చూసినా పూడిక చేరిపోయి, తుప్పలు, తూటి కాడలు పెరిగిపోయి ఉన్నాయన్నారు. కాలువలకు నీరు వదిలినా ప్రవాహం ముందుకు వెళ్ళే పరిస్థితి లేదన్నారు. చివరి ఆయకట్టుకు నీరు అందటం లేదన్నారు. గత యేడాది పశ్చిమ కృష్ణా డెల్టాలో పంటలు ఎండిపోవడానికి కాలువల నిర్వహణ సరిగా లేకపోవడమే కారణమన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా రైతాంగం నుంచి ఈ సమస్యపైనే ఎక్కువ విజ్ఞాపనలు వచ్చాయని తెలిపారు. జలవనరుల శాఖ యుద్ధ ప్రాతిపదికన కాలువలకు, లాకులకు మరమ్మతులు ఈ వేసవి ముగిసేలోగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రుతు పవనాలు ప్రవేశించేలోగా పనులు పూర్తయితేనే రైతాంగానికి మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు.

# స్ట్రాంగ్ రూమ్‌కు ఇవిఎంల తరలింపు

## భారీ భద్రత ఏర్పాటు చేశామన్న కలెక్టర్

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలను అధికారులు స్ట్రాంగ్ రూమ్‌లోకి తరలించారు. నోవా, నిమ్రా కాలేజీల్లో ఉన్న స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ ఢిల్లీరావు మంగళవారం పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. 27 స్ట్రాంగ్ రూంలు 4 బిల్డింగులలో ఏర్పాటు చేశామన్నారు. అన్ని నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేయడం జరుగుతుందన్నారు. వెంటిలేటర్లు, విండోలు అన్నీ సీల్ చేసినట్లు తెలిపారు. రెండు లాక్‌లు ఉంటాయని.. ఒక లాక్ కలెక్టర్ ప్రతినిధి వద్ద, ఒక లాక్ ఆర్‌ఓ వద్ద ఉంటాయన్నారు. సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్, స్టేట్ పోలీస్ ఫోర్స్ కంట్రోల్ భద్రతలో ఉంటుందని చెప్పారు. ప్రతీరోజూ ఇద్దరు ఎంఆర్‌ఓలు, రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. అన్నిరకాల ÷ర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ (ంఖ ఇ÷ఇబితినీనిబ 2024) 80.11? వరకూ వచ్చిందని అంచనా వేశామన్నారు. జగ్గయ్యపేటలో 90? దగ్గరలో పోలింగ్ జరిగినట్లు తెలిసిందన్నారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా ప్రజలు సహకరించారన్నారు. జూన్ 4న కౌంటింగ్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఢిల్లీ రావు వెల్లడించారు.

# మొక్కజోన్న ధరల్లో పతనం..ఆందోళనలో రైతన్నలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మొక్కజొన్న ధరల పతనంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. నాలుగు రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులను అవకాశంగా మలుచుకున్న దళారులు ధరలను తగ్గిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రబీ సీజన్‌లో పండిన మొక్కజొన్న క్వింటా ధర రూ. 2250 లకు మొదట్లో కొనుగోలు చేశారు. ఆ తరువాత క్రమేణా ధరలను అమాంతం తగ్గించారు. గాలి దూమారం వస్తుండటంతో రైతులు మొక్కజొన్నను కల్లాలో పోగు చేయడం వాటి పై టార్పలిన్ పట్టాలు కప్పుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. వ్యాపారులు రైతులలో నెలకొన్న ఆందోళనను ఆసరాగా చేసుకొని తగ్గించి కొనడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తూకంలో కూడ మోసాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 120 కేజీలకు 2 కేజీల 400 గ్రాములు అదనంగా తరుగు తీయడంతో తీవ్రంగా నష్టపోతున్నామన్నారు.

# పోలింగ్ కేంద్రంలో ఓటరుపై దాడి ఘటన

## తెనాలి ఎమ్మెల్యే శివకుమార్‌పై కేసు నమోదు

**గుంటూరు,అక్షిత ప్రతినిధి :**

పోలింగ్ కేంద్రంలో ఓటరుపై దాడికి పాల్పడిన ఘటనలో తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు గొట్టిముక్కల సుధాకర్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఎమ్మెల్యేతోపాటు మరో ఏడుగురు తనపై దాడి చేసినట్లు సుధాకర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలి ఐతానగర్ పోలింగ్ కేంద్రానికి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తన కుటుంబసభ్యులతో కలిసి ఉదయం 11 గంటల సమయంలో వచ్చారు. అయితే అందరితో కలిసి క్యూలైన్‌లో రాకుండా.. నేరుగా పోలింగ్ బూత్‌లోకి దర్జాగా వెళ్లిపోయి ఓటు వేశారు. అప్పటికే దాదాపు రెండు గంటల నుంచి క్యూలైన్లో ఉన్న ఓటర్లు తీవ్ర అసహనానికి గురయ్యారు. వారిలోంచి గొట్టుముక్కల సుధాకర్ అనే వ్యక్తి అందరూ క్యూలైన్లో నిలబడి వచ్చి ఓటు వేయాలని వ్యాఖ్యానించారు. ఓటు వేసి వచ్చిన ఎమ్మెల్యేకు ఆయన అనుచరులు సుధాకర్ అన్న వ్యాఖ్యల గురించి చెప్పారు. దీంతో ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్... 'నువ్వెవరివి రా చెప్పడానికి' అంటూ ఓటరు సుధాకర్ చెంపపై కొట్టారు. దాంతో ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైన సుధాకర్.. తానేం చేస్తున్నానో కూడా తెలియని స్థితిలో, అదే వేగంతో తిరిగి ఎమ్మెల్యే శివకుమార్ చెంపపై లాగి ఒక్కటి కొట్టారు. ఊహించని ఈ పరిణామంతో ఎమ్మెల్యే అవాక్కయ్యారు. ఆయన వెంట ఉన్న కుటుంబసభ్యులు, అనుచరులు వెంటనే సుధాకర్‌పై దాడిచేసి విచక్షణారహితంగా పిడిగుద్దులు కురిపించారు. కాళ్లు, చేతులతో ఎడాపెడా ఎక్కడ పడితే అక్కడ దాడి చేశారు. బాధితుడి ఆర్తనాదాలను విన్న పోలీసులు.. వారి మధ్యకు వచ్చి విడదీసే ప్రయత్నం చేసినా ఫలించలేదు. శివకుమార్ అనుచరులు సుధాకర్‌ను ఇంకా కొడుతూనే ఉన్నారు. వారి నుంచి ఎలాగోలా ఆయనను బయటకు తీసుకొచ్చి, పోలీసు వ్యాన్‌లో తరలించారు. వ్యాన్ వద్దకు తీసుకువెళ్తున్న సమయంలోనూ పోలీసుల సమక్షంలోనే సుధాకర్‌పై దాడి చేస్తూనే ఉన్నారు.

# ఎండలతో ఉపాధి కూలీల్లో అనారోగ్యం

## పనిప్రాంతాల్లో కనీస సౌకర్యాలు మృగ్యం

**విజయవాడ,**

ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఇటీవల అక్కడక్కడా జల్లులు కురిశాయి. అయినా చాలాప్రాంతాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ప్రజలు ఇప్పుడు ఎండలతో ఇంటినుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఉపాధి హామీ కార్మికులు ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వీలుగా ఈ ఏడాది వారికి కనీస పనిదినాలను కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. కరోనా కూడా భయపెడుతోంది. మళ్లీ ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూడా కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉంది. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి. ఎండ తీవ్రతకు పలుగులు కూడా కాలిపోతున్నాయని మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వీటిని పట్టుకుని తవ్వకాలు నిర్వహించలేకపోతున్నామని మహిళా కూలీలు వాపోతున్నారు. మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ అంతంత మాత్రంగానే ఉంది. తాగునీటిని కార్మికులు వారి ఇళ్ల నుంచే తీసుకువెళ్తున్నారు. వేతనాలు ప్రతి రెండు వారాలకు ఒకసారి చెల్లించాల్సి ఉండగా ఆరేడు వారాలకు కూడా కొన్ని ప్రాంతాల్లో వేతనాలు రావడం లేదని కార్మికులు చెబుతున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో విశ్రాంతి కోసం టెంట్లు వేయాలన్న నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వడదెబ్బ తగిలి ఉపాధి కూలి మృతి చెందినా కనీస సౌకర్యాల కల్పనలో జిల్లా యంత్రాంగం పట్టించు కోవడం లేదు. ఉపాధి కూలీల రక్షణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# ఎండలదృష్ట్యా బయటకు రాకండి


**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండలు మండిపోతున్నాయి. వారం రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరిగింది. దీంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది.


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# పిరయాడిక్ డ్రామాలకు పెరుగుతున్న ఆదరణ


## ఆ తరహా కథలతోముందుకు వస్తున్న హీరోలు



కొత్తదనం పంచే క్రమంలో మన కథానాయకులు పిరయాడిక్ సినిమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గత కాలానికి తీసుకెళ్లి వినోదాలను అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడీ తరహా పీరియాడిక్ కథల జోరు తెలుగులో మరింత ఊపందుకుంది. పలువురు అగ్రతారలతో పాటు కుర్రహీరోలు ఈ కథలతోనే సినీ ప్రియుల్ని మురిపించేందుకు సమాయత్తమవుతున్నారు. ఈతరం ప్రేక్షకులు ఇలాంటి సినిమాలపై ఎక్కువ ఆసక్తి కనబరుస్తుండటంతో.. వారి అభిరుచుల్ని దృష్టిలో పెట్టుకునే ఆ తరహా కథలతో ప్రయాణించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.'బాహుబలి', 'ఆదిపురుష్' చిత్రాల కోసం చరిత్ర పుటలు తిరగేశారు కథానాయకుడు ప్రభాస్. ఇప్పుడాయన 'కల్కి 2898ఎ.డి' కోసం తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దీని తర్వాత ఆయన చేయనున్న సినిమాల్లో హను రాఘవపూడి చిత్రం ఒకటుంది. ఇప్పుడీ చిత్రం కోసం మరోసారి గతంలోకి ప్రయాణించనున్నారు ప్రభాస్. ఇది చారిత్రక అంశాలతో నిండిన ఫిక్షనల్ పీరియాడిక్ లవ్-యాక్షన్ డ్రామాగా ఉండనున్నట్లు హను ఇప్పటికే స్పష్టత ఇచ్చారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ దక్కించుకున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. ఆయన త్వరలో బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఓ చిత్రం చేయనున్న సంగతి తెలిసిందే. ఇదీ పీరియాడిక్ టచ్‌తో ఉన్న స్పోర్ట్స్ డ్రామాగానే ఉండనున్నట్లు సమాచారం. పూర్తిగా ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ సినిమా రా, రస్టిక్‌గా ఉండనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఇటీవల కాలంలో నాని నుంచి వచ్చిన విజయవంతమైన చిత్రాల్లో 'దసరా' ఒకటి. శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ ముందు భారీ వసూళ్లు కొల్లగొట్టింది. ఇప్పుడిదే కలయికలో మరో సినిమా రానుంది. ఇది నానికి 33వ చిత్రం. ఇదీ ఓ విభిన్నమైన పీరియాడిక్ యాక్షన్ కథాంశంతోనే ముస్తాబు కానుంది. దీంట్లో నాని ప్రజా నాయకుడి పాత్రలో కనిపించ నున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. విజయ్ దేవరకొండ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ స్పై థ్రిల్లర్ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దీని తర్వాత ఆయన చేయనున్న సినిమాల్లో దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ప్రాజెక్ట్ ఒకటుంది. 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రమిది. రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో విజయ్ ఓ వీరుడిగా కనిపించనున్నారు. 'విరూపాక్ష', 'బ్రో' సినిమాలతో వరుస విజయాలందుకుని జోరు మీదున్నారు సాయిదుర్గా తేజ్. ఇప్పుడాయన రాకేశ్ అనే కొత్త




దర్శకుడితో ఓ చిత్రం చేసేందుకు సమాయత్త మవుతున్నారు. ఇది 1940ల నేపథ్యంలో సాగే ఓ విభిన్నమైన కథాంశంతో రూపొందనున్నట్లు తెలిసింది. ఇక మరో మెగా హీరో వరుణ్‌తేజ్ ప్రస్తుతం చేస్తున్న 'మట్కా' కూడా పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రమే. గతేడాది 'ఏజెంట్'తో చేదు ఫలితాన్ని అందుకున్నారు యువ హీరో అఖిల్ అక్కినేని. ఇప్పుడాయన తదుపరి సినిమాని కొత్త దర్శకుడు అనిల్‌తో పట్టాలెక్కించేందుకు సమాయత్తమవుతున్నారు. ఇదీ ఓ ఆసక్తికరమైన పీరియాడిక్ యాక్షన్ డ్రామాగానే ముస్తాబు కానున్నట్లు తెలిసింది. ఈనెలలోనే విష్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'తో, సుధీర్‌బాబు 'హరోం హర'తో, రాకేశ్ వర్రె 'జితేందర్ రెడ్డి'తో రాబోతున్నారు. ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న పీరియాడిక్ సినిమాల్లో బాలకృష్ణ చిత్రం ఒకటుంది. బాబీ దర్శకత్వం వహిస్తున్న ఆ




సినిమా 80ల నేపథ్యంతో ముడిపడి ఉన్న యాక్షన్ కథాంశంతోనే తెరకెక్కుతోంది. ఇక నిఖిల్ నటిస్తున్న 'స్వయంభూ' చారిత్రక కథాంశంతో ముడిపడి ఉన్న సినిమా కాగా.. 'ది ఇండియా హౌస్' స్వాతంత్ర్యానికి పూర్వం సాగే కథతో తెరకెక్కనుంది. శర్వానంద్ హీరోగా అభిలాష్ రెడ్డి రూపొందిస్తున్న స్పోర్ట్స్ డ్రామా కూడా పీరియాడిక్ టచ్ ఉన్న చిత్రమే కావడం విశేషం. ఇలా గతంలోకి తొంగిచూసేలా చిత్రాలు తెరకెక్కుతున్నాయి.




# డిస్నీలో రానున్న యక్షిణి వెబ్ సీరిస్

ఇప్పటికే డిఫరెంట్ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ లతో ఓటీటీ అభిమానులకు ఫేవరేట్ గా మారింది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. ఈ డిజిటల్ ప్లాట్ ఫామ్ త్వరలో యక్షిణిఅనే మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ను బాహుబలి ప్రొడక్షన్ హౌస్ 'ఆర్కా మీడియా వర్క్స్' పై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు.ఈ సిరీస్‌తోవేదిక, మంచు లక్ష్మి , రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అర్జున ఫాల్గుణ, జోహార్, కోట బొమ్మాళి పీఎస్ వంటి సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని యక్షిణి సిరీస్ ను రూపొందిస్తున్నారు.రీసెంట్ గా 'యక్షిణి' కమింగ్ సూన్ అంటూ ఈ వెబ్ సిరీస్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఇప్పటి దాకా వచ్చిన సోషియో ఫాంటసీ సినిమాలు, వెబ్ సిరీస్ లకు భిన్నమైన కాన్సెప్ట్ తో 'యక్షిణి'ని రూపొందించారు. ఈ సిరీస్ కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.




# ఓటిటిలోకి వస్తోన్న 'విద్య వాసుల అహం'

ఇప్పుడు మరో సినిమా ఇదే ఓటిటి ఆహా లో విడుదలకి సిద్ధం అయింది. ఈ సినిమా పేరు 'విద్య వాసుల అహం' ఇందులో కొంచెం మసాలా కూడా వున్నట్టుగా ఈ సినిమా టీజర్ చూస్తే అర్థం అవుతోంది. అహంతో కూడిన ప్రేమకథ లోని భావోద్వేగాలను, ఇగోలను చూపించడానికి రెడీ అవుతున్నారు విద్య, వాసు. ఈ సినిమా మే 17న ప్రపంచవ్యాప్తంగా ఆహా ఓటీటీ ప్లాట్‌ఫామ్ వేదికగా ప్రీమియర్ కానుంది. ఈ సినిమా కథని కథని టూకీగా చెప్పాలంటే రాహుల్ విజయ్, శివానిలు అసలు పెళ్ళంటే ఇష్టం లేని వాసు, విద్యలుగా ఇందులో కనిపిస్తారు, కానీ ఈ ఇద్దరూ పెళ్లి చేసుకోవలిసి వస్తుంది. పెళ్లయిన తరువాత ఇద్దరూ ఒకరి అభిప్రాయాలకి, ఇంకొకరు గౌరవించాలి, మాట్లాడుకోవాలి, కానీ కాని ఇద్దరూ నేనే నెగ్గాలి అని అనుకుంటే, అదే ఇగోకి పోతే, ఆ పెళ్లి జీవితంలో ప్రేమ బాధ్యతల మధ్యలో ఇగో వస్తే ఎలా ఉంటుంది అనే నేపథ్యలో కథ జరుగుతుంది. అలాంటి సమయంలో వీరిద్దరూ ఇగోతో కలిసే ఉంటారా లేదా పెళ్ళైన కొత్తలో ఉండే మూమెంట్స్ ని ఎంజాయ్ చేస్తారా అనేది తెలియాలంటే ఆహాలో మే 17 వరల్డ్ డిజిటల్ ప్రీమియర్ అయ్యే వరకు వేచి చూడాల్సిందే...



# డేట్లు ఖాళీ లేవంటున్న రష్మిక

కన్నడ సోయగం రష్మిక మందన్న తారాపథంలో దూసుకుపోతున్నది. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో వరుసగా భారీ సినిమాలతో బిజీబిజీగా మారింది. మరో ఏడాది పాటు ఈ అమ్మడి డేట్స్ ఖాళీ లేవు అంటున్నారు. ప్రస్తుతం రష్మిక చేతిలో ఆరు సినిమాలున్నాయి. వీటి షూటింగ్స్ మొత్తం పూర్తి కావడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందంటున్నారు. దాంతో ఈ భామ డేట్స్ కావాలంటే మరో ఏడాది పాటు ఆగాల్సిందే. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో పుష్ప-2, రెయిన్‌బో, గర్ల్‌ఫ్రెండ్, కుబేర చిత్రాల్లో నటిస్తున్నది. 'పుష్ప-2' చిత్రీకం ణ తుదిదశకు చేరుకోగా..మిగిలిన మూడు చిత్రాలు షూటింగ్స్ జరుపుకుంటున్నాయి.



# డాక్టర్‌ను..యాక్టర్‌ను కావాలనుకున్నవే: శ్రీలీల

సినీ తారల్లో ఇదివరకు చాలామంది డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యానని చెప్పేవాళ్లు. నవతరం కథానాయిక శ్రీలీల మాత్రం డాక్టర్, యాక్టర్ ఈ రెండు వృత్తుల్నీ నాకు నేనుగానే ఎంచుకున్నా అంటోంది. మా ఇంటి వాతావరణం ప్రభావమో ఏమో... పాఠశాల రోజుల్లోనే పెద్దయ్యాక వైద్యురాల్ని కావాలని నాకు నేనుగా నిర్ణయం తీసేసుకున్నా. ఆ దిశగానే నా చదువులు సాగాయి. ఇక నటన అంటారా? నాకు చిన్నప్పట్నుంచీ నాట్యంలో ఉన్న ప్రవేశం నన్ను వేదికలెక్కించింది. ఆ ప్రతిభే నటనవైపూ తీసుకొచ్చింది. ఈ రెండు వృత్తుల ప్రయాణం వేర్వేరుగా అనిపించినా... రెండు కూడా ప్రజలతో ముడిపడినవే కదా. అందుకే రెండింటిపైనా నాకు ఒకే రకమైన ప్రేమ ఉంటుందని చెప్పుకొచ్చింది శ్రీలీల. రొమాంటిక్ ప్రేమకథలన్నా, పీరియాడిక్ కథలన్నా అమితమైన ప్రేమ అని, వాటిల్లో నటించే అవకాశం వస్తే అస్సలు వదులుకోనని చెప్పింది శ్రీలీల.

# 13 ఎంపీ సీట్లు 'హస్త'గతం!

## కంటోన్మెంట్‌లో 20 వేల మెజార్టీ సాధిస్తున్నాం

## బిజెపికి 210 సీట్లు కూడా దాటబోవు

## మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:

: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని... ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం మీద 210 ఎంపీ సీట్లు కూడా దాటేలా లేదన్నారు. తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 9 నుంచి 13 ఎంపీ స్థానాలు గెలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ సరళిపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సికింద్రాబాద్‌లో గతం కంటే పోలింగ్ మెరుగైందని, కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం 20వేల మెజార్టీ వస్తుందన్నారు. ఆరేడు స్థానాల్లో భారాసకు డిపాజిట్లు కూడా రావు. మెదక్‌లో భాజపా మూడో స్థానంలోకి వెళ్లింది. ఏ పార్టీకి ఆ పార్టీ పనిచేసి ఉంటే అంచనా వేయడం సులువు. భారాస శ్రేణులు పూర్తి స్థాయిలో భాజపాకు పనిచేశాయి. భాజపాకు ఇవాళ ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటే 13 స్థానాలు వస్తాయని సమాచారం ఉంది. ఇంతటితో రాజకీయ కార్యకలాపాలు ముగిశాయి. ఇప్పటినుంచి పరిపాలనపై దృష్టి ఉంటుందన్నారు. రేపటి నుంచి పరిపాలనపై పూర్తిగా దృష్టి పెడుతామన్నారు. ధాన్యం కొనుగోలు రుణమాఫీపై దృష్టి పెడతామని వివరించారు. స్కూళ్లు ఓపెన్ అవుతాయి కాబట్టి వాటిపై దృష్టి పెడుతామని అన్నారు. రుణమాఫీ కోసం ఎఫ్ఆర్బీఎం పరిధిలో లోన్ తీసుకుంటామని చెప్పారు. ఇక రాజకీయం ముగిసిందని.. రాష్ట్రంలో తన దృష్టి పూర్తిగా పరిపాలనపైనే పెడుతానని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు ఏం అనుకున్న తాను పట్టించుకొనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కూడా పూర్తిగా ఇవ్వలేదని ప్రతిపక్షాలు అన్నాయని.. ఇప్పుడు రైతు బంధు నిధులు వేశాక మా క్రెడిట్ అని చెబుతున్నారని అన్నారు. అసెంబ్లీలో చర్చ చేసి ఏదైనా నిర్ణయం తీసుకుంటామని... లేదంటే అఖిలపక్షం పెడుతామని చెప్పారు. రేషన్ షాపుల్లో నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి పంచుతామని స్పష్టం చేశారు. సామాన్యులు కొనుగోలు చేసే 9 వస్తువులు రైతుల నుంచి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు ఇస్తామని మాటిచ్చారు. స్టేట్‌కు ఏం కావాలో వాటిని అమలు చేసేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలుకానుంది, సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫామ్ తదితర అంశాలపై సమీక్ష చేస్తా. ఫార్మర్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి దానికి ఆదాయం సమకూర్చుతాం. దాని ద్వారా రుణం తీసుకుని రైతు రుణమాఫీ చేస్తాం. రైతుకు పెట్టుబడి, గిట్టుబాటు ధరలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. రేషన్ దుకాణాల ద్వారా గతంలో మాదిరి ఎక్కువ వస్తువులు తక్కువ ధరకు ఇస్తాం. ఏయే వస్తువులు ఇవ్వొచ్చో పరిశీలించి నిర్ణయిస్తాం. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని సీఎం స్పష్టం చేశారు.

# ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయుల పై లాఠీ చార్జి చేయించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలి

## టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి

కోదాడ అక్షిత ప్రతినిధి



నారాయణ ఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్ ప్రాంతం లో ఎన్నికల విధులు నిర్వ హించిన ఉపాధ్యాయులు తమ కు రావాల్సిన 5 రోజుల భత్యం రాష్ట్ర వ్యాప్తంగా ఏక రీతిగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నందుకు,అమానుషంగా,అమానవీయంగా, విధులు నిర్వ హించి న వారిపై పోలీసుల తో లాఠీ చార్జి చేయిచడాన్ని టి పి టి ఎఫ్ సంఘం సూర్యాపేట జిల్లా పక్షాన ఖండిస్తున్నాం అన్నారున్యాయంగా తమకు రావాల్సిన వేతన బత్యాలను ఇవ్వాలని అడిగిన వారిపై పోలీసు బలాల తో ప్రయోగాలు చేయడం అత్యంత దారుణం అన్నారుఎన్నికల శిక్షణ లో ఉపాధ్యాయులు విధుల పట్ల ఎంతో అంకిత భావం తో పనిచేస్తారని పొగిడిన అధికారులే,పనులు ముగించు కున్నాక దాడులు చేయించడం అత్యంత దారుణం. ఈ ఘటనను ఖండిస్తూ,గొడవ కు కారణమైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటన లో పి ముత్తయ్య . సి హెచ్ బిక్షం పేరు కొన్నారు.

# ఎన్నికల నిర్వహణ సంతృప్తికరంగా జరిగింది..

## ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, జిల్లా ప్రజలకు సహకరించిన పాత్రికేయులకు అభినందనలు.

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:



పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరగడం పట్ల జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు వర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి మే 13వ తేదీ వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ సహకారాలు వారి భాగస్వామ్యం మరవలేనిదని ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని కలెక్టర్ అభినందించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషకరమని పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగినవి, ఎండలు తీవ్రంగా ఉన్నా కూడా ఎండను లెక్కచేయకుండా ఓటు హక్కు వినియోగించుకోవడంలో చైతన్యం చాటారని అందువల్ల గత పార్లమెంటు ఎన్నికల కంటే అధికంగా పోలింగ్ నమోదు జరిగిందని. నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని హుజూర్నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 1,91,945 పోల్ కాగా 76.34% శాతం ,కోదాడలో 1,84,415 పోల్ కాగా 75.21 శాతం, సూర్యాపేటలో 1,78,378 పోల్ కాగా 73.07 శాతం, తుంగతుర్తి లో 1,92,005 పోల్ కాగా 74.06% శాతం నమోదు అయ్యాయని, జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పురుషులు 3,70,026 ,మహిళలు 3,76,686, ట్రాన్స్జెండర్స్ 31 ఓట్లు పోలయ్యాయని, జిల్లాలో మొత్తం 1,000,012 ఓటర్లకు గాను 7,46, 743 మొత్తం పోలైనట్లుగా 74.67% నమోదయిందని, తమ పూర్తి సహకారాన్ని అందించినందుకు పాత్రికేయులకు సిబ్బందికి అభినందనలు తెలిపినట్లు కలెక్టర ఒక ప్రకటనలో తెలిపారు.

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత

## ఇవిఎంలను చేర్చి సీలు వేసిన అధికారులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:

తెలంగాణ వ్యాప్తంగా ఇవిఎలంను ఆయా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూములకు చేర్చారు. భద్రతా బలగాల సమక్షంలో వీటిని ఆయా కేంద్రాలకు చేర్చారు. సిసి కెమరాలను ఇప్పటికే అమర్చారు. స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈవీఎం, వీవీ ప్యాట్ల స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలు మోహరించారు. ఆయా స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాలు, స్టాం÷-రగ్ రూమ్స్ వద్ద రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. అలాగే స్టాం÷-రగ్ రూముల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర, రాష్ట్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేశారు. అగ్నిమాపక సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు.కాగా.. రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌సభ పోలింగ్ ప్రక్రియ ముగిసింది. నిన్న ఉదయం 7 గంటల పోలింగ్ మొదలవగా సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. కొన్ని చోట్ల సరైన సమయానికే పోలింగ్ ముగియగా.. మరికొన్ని పోలింగ్ బూత్‌ల వద్ద మాత్రం రాత్రి 11 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 6 గంటల లోపు క్యూలో నిల్చున్న ఓటర్లకు నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా కూడా ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో పలు ప్రాంతాల్లో రాత్రి 11 గంటల వరకు పోలింగ్ పక్రియ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 64.74శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

# కుక్క దాడిలో పసికందు మృతి

వికారాబాద్, అక్షిత ప్రతినిధి:

వికారాబాద్ జిల్లా తాండూర్‌లో విషాదం నెలకొంది. గౌతాపూర్‌లోని నాపరాతి పాలిష్ యూనిట్‌లో దత్తు, లావణ్య అనే దంపతులు కూలీలుగా పని చేస్తున్నారు. అయితే పాలిషింగ్ యూనిట్ యజమాని ఓ పెంపుడు కుక్కను పెంచుకుంటున్నాడు. ఈ కుక్క దత్తు కుమారుడు సాయినాథ్(5 నెలలు)పై దాడి చేసి చంపింది. దాంతో ఆగకుండగ ఆ పసికందును కండ కండలు పీక్కుతిన్నది. దీంతో బిడ్డను కోల్పోయామన్న బాధలో దత్తు అతని భార్య కలిసి పెంపుడు కుక్కపై దాడి చేసి చంపారు. సాయినాథ్ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చనిపోయిన బిడ్డను గుండెలకు హత్తుకుని రోదించిన తీరు అందర్నీ కంటతడి పెట్టించింది.

# బీజేపీ 12 నుండి 15 స్థానాల్లో గెలుస్తుంది

## బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ధీమా

మహబూబ్‌నగర్,అక్షిత ప్రతినిధి:



తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 12 నుండి 15 స్థానాల్లో గెలుస్తుందని మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థిగా 3 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందుతానని తెలిపారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో అరుణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వారు ఓటర్లకు డబ్బులు చూపి ప్రలోభాలకు గురి చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా.. ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని డీకే అరుణ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చెప్పకుండా.. తనపై వ్యక్తిగత దూషణలు చేశారని తెలిపారు. ఒక మహిళ అని కూడా చూడకుండా తనను కించ పరిచారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ నాయకులు అనేక రకాలుగా తనపై దూషణలు చేశారని ఆరోపించారు. ఒక మహిళ ఎంపీ స్థానంలో పోటీ చేస్తే ప్రజాదరణ తట్టుకోలేక తనను ఓడించేందుకు విచ్చలవిడిగా మద్యం, డబ్బులు పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల పాలనలో ప్రజలను నుండి తీవ్ర అసంతృప్తి కొని తెచ్చుకుందని తెలిపారు. నరేంద్ర మోడీ అభివృద్ధి పనులను చూసి దేశ భవిష్యత్ కోసం.. గ్రామ గ్రామాన యువకులు, మహిళలు, వృద్దులు బీజేపీకి ఓటేసి మద్దతు తెలిపారన్నారు.

# రాగల మూడు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి వర్షాలు

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి:

తెలంగాణలో రాగల మూడు రోజులపాటు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం, బుధవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఆవర్తనం ఏర్పడిందని వాతావరణకేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు పడతాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు, బుధవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో 30, 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇక గురువారం ఉదయం నుంచి భారీగా ఈదురుగాలులతోపాటు ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అయితే వర్షాలు నేపథ్యంలో పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందని.. ఈ నేపథ్యంలో తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆ యా జిల్లా ఉన్నతాధికారులకు సూచించినట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అలాగే ఈ వర్షాల కారణంగా ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వివరించారు.



# నిజామాబాద్ సీటు మాదే

## కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి

నిజామాబాద్,అక్షిత ప్రతినిధి:



నిజామాబాద్ పార్లమెంట్ లో కాంగ్రెస్ గెలువ బోతుందని కాంగ్రెస్ నేతలు అన్నారు. లక్షా 30 వేల మెజారిటీ తో జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని, కాంగ్రెస్ కు ఓటు వేసిన ప్రజలకు ధన్య వాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళి పై.. కాంగ్రెస్ నేతల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి , ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆశించిన స్థాయిలో ఓటింగ్ జరిగిందన్నారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి వరం. అభ్యర్థి మంచి తనం మనకు ప్లస్ పాయింట్ అని వారు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్. నాయకులు బీజేపీ తో కుమ్మక్కయ్యారు. క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డ. ప్రజలు మాకు ఓటు వేశారన్నారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ గెలుపు బాట లో ఉందని పోలింగ్ సరళి బట్టి తెలుస్తుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నా గెలుపు కోసం కృషి చేశారని, బీజేపీ మతతత్వ పార్టీ అని ఆయన ఆరోపించారు. రాజకీయ లబ్ది కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టి బీజేపీ నేతలు ముందుకు వెళ్లారని జీవన్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్నికలు శాంతి యుతంగా జరిగాయని, మత సామరస్యానికి ప్రతీకగా నిజామాబాద్ నిలిచిందన్నారు. చక్కెర కర్మాగారం పున ప్రారంభానికి ప్రభుత్వం చిత్త శుద్ధి నీ ప్రజలు గుర్తించారని, సమిష్టి నాయకత్వం వల్లే విజయం వరించబోతుందని ఆయన పేర్కొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంటు సీటు కాంగ్రెస్‌దే

## ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

కామారెడ్డి, అక్షిత ప్రతినిధి:

పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటు సీటు కాంగ్రెస్ గెల్చుకుంటుందని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 11 ఎంపీ సీట్లను గెలుస్తుందని తెలిపారు. మరోవైపు.. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ టీంమ్ అని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని విమర్శించారు. కేసీఆర్ ఆర్ఎస్ఎస్ ఏజెంట్ అని అన్నారు. నిన్న తెలంగాణలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు పువ్వు గుర్తుకు ఓటెయ్యమని చెప్పడం నిదర్శనం అని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కేసీఆర్ కూతురు కవితను జైలు నుంచి బెయిల్ పై బయటకు తీసుకురావడానికి కేసీఆర్ బీజేపీతో లోపాయి కారి ఒప్పందం కుదుర్చు కున్నాడని షబ్బీర్ అలీ ఆరోపించారు. నిన్నటి వరకు దేశంలో ప్రాంతీయ పార్టీల నాయకులు ప్రధానమంత్రి అవుతారని చెప్పిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీని బీజేపీ పార్టీకి అమ్మిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని దుయ్యబట్టారు. ఐదు నెలలలో బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని అన్నారు. బీజేపీ పార్టీకి అమ్ముడుపోయిన పార్టీ బీఆర్ఎస్ అని తీవ్ర విమర్శలు చేశారు. మతతత్వ పార్టీతో కలిసిన బీఆర్ఎస్ పార్టీకి.. సెక్యులరిజం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## దాన్యం కొనుగోలును పూర్తి చేయాలి




వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం, 15 మే 2024 పేజీలు : 8


# బీఆర్ఎస్‌కు కంచుకోట "మిర్యాలగూడ"

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
పార్లమెంట్‌లో తెలంగాణ గళాన్ని వినిపించాలి
నల్లమోతు సిద్దార్థ

మిర్యాలగూడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ అభివర్ణించారు. తమ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు.



వార్త 2లో



## సెంట్రల్ సిలబస్ ఉత్తీర్ణతలో సత్తా చాటిన క్షత్రియ పాఠశాల

వార్త 8లో



## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపిస్తాం

వార్త 3లో

# స్ట్రాంగ్ రూంల్లో ఇవిఎంలు భద్రం

సిఆర్పిఎఫ్ భద్రత, పోలీస్ భద్రతలో గోదాం
కలెక్టర్ హరి చందన



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

సోమవారం (13 మే) జరిగిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌లో పోలైన ఈవీఎంలను నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచడం జరిగింది.నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చే దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట, నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గాలకు...మిగతా 2లో



## దళిత బిడ్డకు ప్రాణం పోసిన నీలిమ హాస్పిటల్....

వార్త 8లో



## మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

వార్త 6లో



వార్త 2లో

## కబ్జా కోరల్లో అబ్దుల్ మియా కుంట కనుమరుగు..

# బీఆర్ఎస్‌కు కంచుకోట "మిర్యాలగూడ"

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## పార్లమెంట్ లో తెలంగాణ గళాన్ని వినిపించాలి

## నల్లమోతు సిద్దార్థ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ అభివర్ణించారు. తమ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత నల్లమోతు భాస్కర్ రావుకే దక్కుతుందన్నారు. నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన బీఆర్ఎస్ క్యాడర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ లో తెలంగాణ గళాన్ని వినిపించాలంటే బీఆర్ఎస్ పార్టీ ప్రాతినిథ్యం తప్పనిసరి అని అన్నారు. కంచర్ల కృష్ణా రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచి ప్రచారం ముగిసే తేదీ నాటికి బీఆర్ఎస్ శ్రేణులు మిర్యాలగూడ నియోజకవర్గంలోని గడపగడపకు వెళ్లి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించాయని అన్నారు. నమూనా బ్యాలెట్ పేపర్ ను కార్యకర్తలు ప్రదర్శించి అవగాహన కల్పించారని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. బీఆర్ఎస్ క్యాడర్ లో జోష్ నింపేందుకు గులాబీ దళపతి కేసీఆర్ శ్రీకారం చుట్టిన పోరుబాట కార్యక్రమం, రోడ్డు షో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచే ప్రారంభం కావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మిర్యాలగూడ లో కేసీఆర్ చేపట్టిన రోడ్డు షో గులాబీ శ్రేణుల్లో నయా జోష్ నింపిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన పోరాటపటిమ ప్రదర్శించిన భారత రాష్ట్ర సమితి శ్రేణులు అందరికీ, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎదురుదెబ్బలు ఎన్ని కొట్టావు అన్నది కాకుండా.. ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా.. సవాళ్లు ఎదుర్కొని తిరిగి నిలబడి పోరాటం చేశామన్నదే ముఖ్యం' అన్న నానుడిని నిజం చేసిన పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత తిరిగి బలంగా నిలబడి కొట్లాడడం ఆషామాషీ వ్యవహారం కాదని.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన నిబద్ధతతో పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ వెంట నడిచి, ఎన్నికల్లో ప్రజామోదం కోసం కొట్లాడిన తీరు అద్భుతమన్నారు. గత రెండు మూడు నెలలుగా సామాజిక మాధ్యమాల్లో పార్టీ కోసం పని చేసిన, ప్రతి ఒక్క సోషల్ మీడియా వారియర్స్‌కి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ మీద ఉన్న ప్రేమ, కేసీఆర్‌పై ఉన్న అచంచలమైన విశ్వాసంతో పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో తమ వాణిని బలంగా వినిపించి, అద్భుతంగా కొట్లాడారన్నారు. తమ పార్టీ శ్రేణులు చేసిన ఈ పోరాటం గొప్ప ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నట్లు నల్లమోతు సిద్దార్థ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసిన ఓటరు మహాశయులకు, దాదాపు రెండు నెలలకు పైగా ప్రచార కార్యక్రమాల్లో అహర్నిశలు పాల్గొన్న నేతలకు, కార్యకర్తలకు నల్లమోతు సిద్దార్థ ధన్యవాదములు తెలిపారు.

# స్ట్రాంగ్ రూంల్లో ఇవిఎంలు భద్రం










(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన ఈవీఎంలన్నింటిని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు హాజరుకాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆధ్వర్యంలో ఈవీఎంలను భద్రపరచడం జరిగింది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు, దుప్పలపల్లి గోదాం మొత్తం పూర్తిగా సిఆర్పిఎఫ్ భద్రత, పోలీస్ భద్రతలో ఉంచడం జరిగింది. సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా ఈవీఎంలు అన్ని దుప్పలపల్లి గోదాంకు చేరుకోగా వాటన్నిటినీ స్ట్రాంగ్ రూములలో ఉంచి ఎన్నికల పరిశీలకుల సమక్షంలో వాటికి సీల్ వేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్డీవోలు, అడిషనల్ ఎస్పి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి ,పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, డిఆర్ డిఓ నాగిరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిఎస్పి శివరామిరెడ్డి, జిల్లా అధికారులు, ఎలక్షన్ విభాగం సూపరిం టెండెంట్ విజయ్, చంద్ర వదన తహసిల్దారులు తదితరులతో పాటు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి శంకర్ నాయక్, బిఆర్ ఎస్ నుండి పంకజ్ యాదవ్, బిజెపి నుండి నూకల నరసింహారెడ్డి, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గోలి సైదులు, చోలేటి ప్రభాకర్, సిరిశాల సీనయ్య, స్వతంత్ర అభ్యర్థుల తరఫున వారి ప్రతినిధులు యాదగిరి, నరసింహ తదితరులు ఉన్నారు.

# కబ్జా కోరల్లో అబ్దుల్ మియా కుంట కనుమరుగు..

## శంబిపూర్ లో కుంట ఎఫ్ టి ఎల్ ను చెర పట్టిన కేటుగాళ్లు.. ప్రధాన రహదారికి ఆనుకోని ఉండడమే కబ్జాదారుల కన్ను పడింది కుంట పై..

## మొద్దు నిద్రలో ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోచెరువుల కుంటలు కట్టు కాలువలు సైతం కానరాకుంట కబ్జార్దారుల చేతుల్లో దాహానికి బలైపోతున్నాయి ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల పరివేక్షణ లోపం చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా. ఉంది సామెతగా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు మొద్దు నిద్రలో ఉండడం గమనార్హం..? శంబిపూర్ గ్రామం.ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న అబ్దుల్ మియా కుంట సర్వేనెంబర్ 142 విస్తీరణ 2 ఎకరాల 20 గుంటలు కుంట ఎఫ్ టి ఎల్ లో కబ్జా దర్జాగా నిర్మాణాలు జరుగుతున్న అటువైపు చూడకపోవడం ఏమిటని. కబ్జాదారులతో అధికారులు ములాకత్ అయినట్టేనా.? అని స్థానికులు విమర్శిస్తున్నారు. చెరువు శిఖం భూములలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసిన సర్కారు యంత్రాంగం నిర్లక్ష్యంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు క్రమక్రమంగా చెరువులను.పూడుస్తూ అక్రమ దందాను.కొనసాగిస్తున్నారు .రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యానికి. కనుమరుగై




పోతున్నయి ఎఫ్ టి ఎల్ బఫర్ జూన్ లలో పనులు జరుగుతున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు.ఏది ఏమైనా అబ్దుల్ మియా కుంటను పరిశీలన చేసి ఎఫ్ టి ఎల్ బఫర్ జూన్ లో నిర్మాణాలు జరగకుండా కబ్జాదారుల పై చర్యలు తీసుకొని కుంటను రక్షించవలసిందిగా శంబిపూర్ ప్రజలు కోరుతున్నారు..



# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపిస్తాం

## బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆక్రమించిన భూములను వెలికితీసి పేదలకు పంచుతాము

## పదేళ్ల పాలనలో బిఆర్ ఎస్ పార్టీ నాయకుల భూకబ్జాలు, అక్రమాలు, అవినీతి ని బయటపెడతాం

## పార్లమెంటు ఎన్నికలలో మెజారిటీ రాకపోతే జగదీష్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

## మాజీ మంత్రి, నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట నియోజకవర్గం లో మాజి మంత్రి జగదీష్ రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలు బయటకు తీస్తామని, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గత పదేళ్ల పాలనలో చేసిన భూ కబ్జాలను వెలికితీసి, ఆ భూములను పేదలకు పంచుతామని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ ఏజెంట్ లు, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో పేదలను భయపెట్టి , పేదల భూములను బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆక్రమించారని, వాటిపై విచారణ జరిపి, పేదలకు భూములను పంచుతామని అన్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా జిల్లా లకు జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమి లేదని, తాను ఎమ్మెల్యే గా పనిచేసిన సమయంలో 400%ఎఙ, 220 ఎఙ, 132 ఎఙ% సబ్ స్టేషను లను తీసుకుని వచ్చానని, 33 కెవి సబ్ స్టేషను లను 14మంజూరు చేశానని ఆయన అన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన జగదీష్ రెడ్డి వాటిని ఆయన చేసిన అభివృద్ధి గా చెప్పుకున్నారని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఎస్ ఆర్ ఎస్ పి రెండవ దశ పూర్తి చేసి సూర్యాపేట కు గోదావరి జలాలు తీసుకుని వస్తే ఆ తరువాత ఆనీళ్లకు జగదీష్ రెడ్డి పసుపు, కుంకుమ చల్లి పూజలు చేశారని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న జానారెడ్డిని ఒప్పించి పాలేరు జలాలు సూర్యాపేట కు తీసుకుని రావడానికి కాలువలు తవ్వితే వాటిని బిఆర్ ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకంగా ప్రచారం చేసుకున్నారని అన్నారు. తన పాలనలో సూర్యాపేట లో విశాలమైన ప్రదేశంలో నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం చేశానని అన్నారు. ఐదు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తనకు టిక్కెట్ ఆలస్యంగా రావడం వలన సమయం లేకపోవడం వలన ప్రణాళిక ప్రకారం ప్రచారం చేయలేక పోయానని అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి కి అత్యధిక మెజారిటీ తీసుకుని వస్తామని అన్నారు. సూర్యాపేట పట్టణంతో పాటు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని, బిఆర్ ఎస్ పార్టీ కి ఏజెంట్ లు లేరని , బిఆర్ ఎస్ నాయకులు ఎక్కడా కూడా కనిపించలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి విజయం కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదములు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు వేసి, వారి ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులను ఎంపిక చేస్తామని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా కు చెందిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి లను సూర్యాపేట నియోజకవర్గానికి తీసుకుని వచ్చి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గత పదేళ్ల కాలంలో ఏ గ్రామంలో కూడ రోడ్లు వేయలేదని, గ్రామాలకు వచ్చే బిఆర్ ఎస్ పార్టీ నాయకులను నిలదీసి ప్రశ్నించాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో నియోజకవర్గం నుండి మొత్తం 2,44,116 మంది ఓటర్లకు గాను 1,78,378 మంది ఓటింగ్ లో పాల్గొన్నారని, మొత్తం ఓట్లలో 73% మంది ఓట్లు వేశారని , గతంలో కంటె ఎక్కువగా పోలింగ్ జరిగిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని , వాటిని పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. పెన్ పహాడ్ మండల ప్రజలు రెండు లిఫ్టులు కావాలని అడిగారని, ఇరిగేషన్ అధికారులను తీసుకుని వెళ్లి సమీక్ష చేస్తామని, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరు చేస్తామని అన్నారు. పార్లమెంటు ఎన్నికలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయడం వలన పార్టీకి ప్రతి చోటా మెజారిటీ వస్తున్నట్లు తెలుస్తుందని అన్నారు. తాను ప్రతి కార్యకర్తకు అందుబాటులో వుండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు. రాబోయే పంచాయతి ఎన్నికలు, ఎంపిటిసి, జెడ్పీటిసి, సహకార సంఘాల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో విజయం సాధించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలలో బిఫామ్ ఇచ్చిన నాయకులను ఇంఛార్జ్ లుగా ప్రకటించారని, కాబట్టి సూర్యాపేట లో రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇంఛార్జ్ గా పనిచేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రజల కోసం పనిచేసే నిజమైన నాయకుడని అన్నారు. తుంగతుర్తి లో గ్రామగ్రామన కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారని, ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఆధిపత్యం వుండే కాలంలో, ఫ్యాక్షన్ రాజకీయాలలో పార్టీ కార్యకర్తలకు దామోదర్ రెడ్డి అండగా నిలచారని, పార్టీని కాపాడుకున్నారని అన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోవడం వలన కార్యకర్తల అభిష్టం మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలిచారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరితే మంత్రి పదవి ఇస్తామని ఎన్టీఆర్ ఆహ్వానించినప్పటికి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ని విడిచిపెట్టి వెళ్లలేదని అన్నారు. తాను ముందు నిలబడి పార్టీ ని నడిపించే నాయకుడు దామోదర్ రెడ్డి అని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పిసిసి ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, మాజి ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, నాయకులు గోదాల రంగారెడ్డి, పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చింతమల్ల రమేష్, వీరన్న నాయక్, కోతి గోపాల్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, అబ్దుల్ రహీం, పలువురు కౌన్సిలర్ లు, నాయకులు పాల్గొన్నారు.



# కార్మికులకు అండగా ఉంటాం.

## బిఆర్.టి.యు రాష్ట్ర కార్మిక నాయకులు..




**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

ఖాజా గూడ హిల్ లోని జూబ్లీ రెడీమిక్స్ కంపెనీ జెసిబి ఓనర్ నారాయణ రెడ్డి దగ్గర, షబ్బీర్ అనే కార్మికుడు డ్రైవర్ గ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. ఓనర్ నారాయణ రెడ్డి కావాలని జెసిబి డ్రైవర్ గ పనిచేస్తున్న షబ్బీర్ ని తీసివేయడం జరిగింది. షబ్బీర్ కు జనవరి,ఫిబ్రవరి, రెండు నెలల వేత్తనం 40/- వేల రూపాయలు రావాల్సి ఉండగా ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ ఎండి షబ్బీర్ కు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన జెసిబి ఓనర్ నారాయణ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన జనవరి, ఫిబ్రవరి రెండు నెలల వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ ఎండి షబ్బీర్ కి మొత్తం 40/వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ ఎండి షబీర్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# దాడి...గాయాలు...ఫిర్యాదు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ముఖ్య కార్యకర్తలు దుర్గాచారి, శ్యామ్, క్రాంతి, జనార్ధన్, శ్రీనివాస్ ల ఇళ్ళపై మారణాయుధాలతో కొడవలి, ఐరన్ రాడ్ కర్రలతో సోమవారం రాత్రి దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని ఒన్ టౌన్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. రు. ఈ దాడిలో దుర్గాచారి బొటనవేలు ఫ్రాక్చర్ అయ్యింది, స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక వైద్యం చేసి అనంతరం స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం అందించారు. గాయపడిన జనార్ధన్, శ్యామ్ లను ఇంటికి పంపారు. తిరిగి ఇంటికి చేరుకున్న వారిని తీవ్ర దుర్భాషలతో దూషిస్తూ గేట్, ప్రహరీ గోడ కూల్చి విచక్షణ రహితంగా కొట్టారని తగిన చర్యలు తీసుకుని తమ ప్రాణాలు కాపాడాలని ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వార్డు విడిచి వెళ్లాలని లేదా చంపుతామని బెదిరిస్తూ కాంగ్రెస్ పార్టీకి చెందిన పాతూరి ప్రసాద్, పాతూరి మురళీ, అఖిల్, వేంకటేశ్వర రావు, శరత్, శ్రీనివాస్ లక్కీ, తన్నీరు సాయి, రవి పోలీసు వారి ముందే బరితెగించి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద మధ్యాన్నాం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన సంయమనంతో ఓపికతో ఉన్నామని చెప్పారు. భవిష్యత్తులో తమ ప్రాణాలకు హాని ఉన్నదని కాపాడాలని పోలిస్ వారిని కోరారు.



# మృతుని కుటుంబానికి కొమ్మూరి ఆర్థిక సహాయం

**చేర్యాల,మే14 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మొహమ్మద్ అహ్మద్ పెద్ద కుమారుడు యాకూబ్ పాషా (29) యాక్సిడెంట్ లో ప్రమాదవశాత్తు గా మరణించినాడు. ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు జనగామ కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డికి తెల్పగా, మంగళవారం మృతుని కుటుంబాన్ని కొమ్మూరి ప్రతాపరెడ్డి పరామర్శించి, హమ్మద్ కు 10000/- రూ. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ప్రతాప్ రెడ్డి సంబంధిత రోడ్డు అండ్ బిల్డింగ్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపినారు. కొమ్మూరి వెంట ఆకునూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు, సీనియర్ నాయకులు చీపురు బిక్షపతి, ఎండి



హైమత్, మాజీ ఎంపీటీసీ టీ వేణుగోపాల్, కోయినేని నరసయ్య, అవ్వల్ శ్రీనివాస్,తదితర నాయకులు ఉన్నారు.


# జనగామ లో ఘోర రోడ్డు ప్రమాదం...యువకుడి మృతి...





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కేంద్రం లో సోమవారం రాత్రి జనగామ పాలకేంద్రము ఏరియాకు చెందిన మునుకుంట్ల రవి అనే 37 సంవత్సరాల వ్యక్తి తన స్పెండర్ బైక్ పై ప్రవేట్ సంస్థలో ఉద్యోగం ముగించుకుని వెళ్తుండగా వెనుక వైపు నుండి వస్తున్న టాటా కారు ఢీకొనడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి . వెంటనే అతన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే మృతి చెందాడు. వివరాలకు వెళ్తే వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మునుకుంట్ల రవి, ఫెస్టిసైడ్ కెమికల్స్ స్వాల్ కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తన పని ముగించుకొని ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో యశ్వంతపూర్ వైపు నుండీ జనగామ వైపుకు వేగంగా వస్తున్నా టాటా పంచ్ కారు టీస్ 27 ఎఫ్ 7117, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎదురుగా గల హనుమాన్ గుడి వద్ద రవిని వెనుక నుండి ఢీకొట్టడంతో అతని తలకు బలమైన గాయం కావడం తో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో రవి




మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తి తరిగొప్పుల మండలం సోలిపూర్ గ్రామానికి చెందిన దండం ప్రతాప్ అలియాస్ ప్రసంగి మద్యం మత్తు లో ఉన్నాడు. నిందితుడు ప్రస్తుతం పోలిసుల అదుపులో ఉన్నాడు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం అనంతరం తన స్వంత గ్రామం అయిన ఇల్లందుకు తరలించారు.పోలీసులు కేసులో దర్యాప్తు చేస్తున్నారు.

# డీటిడీఓ ప్రేమకళ పై ఏసీబీతో విచారణ జరిపించాలి

## లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ అక్రమాలకు పాల్పడుతుందని ఆమెపై ఏసీబి తో విచారణ జరిపించాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ కోరారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ హన్మకొండ, జనగాం జిల్లాలకు గిరిజన అధికారిగా వచ్చిన మూడేళ్ల నుంచి అక్రమార్జన ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు.



హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల నుంచి మధ్యవర్తుల ద్వారా లక్షలరూపాయలు వసూలు చేస్తూ డబ్బులు ముట్టచెప్పిన వారికి అదనంగా మరో వసతి గృహం బాధ్యతలు అప్పజెబుతూ ఇదేమిటని అడిగిన వారిని టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు వీ ఆల్య, విజయలక్ష్మి, జ్యోతి అనే వార్డెన్ లకు అదనపు వసతి గృహాల బాధ్యతలను అప్పగించడం తో పాటు జనగాం జిల్లాలో సైతం ఒక్కొక్కరికి రెండు హాస్టల్స్ అప్పగీస్తూ హాస్టల్లలో ప్రతీ నెల డైట్ బిల్లులలో ఇరవై శాతం తీసుకొని పిల్లల హాజరు నూరు శాతం వేసుకొండని వార్డెన్లకు చెబుతూ కోట్ల రూపాయలు సంపాదించిన గిరిజన సంక్షేమ శాఖను భ్రష్టు పట్టిస్తున్న ప్రేమకళపై అవినీతి నిరోధక శాఖవారు విచారణ జరిపాలని కోరారు.

# వ్యర్థాలతో కంపు చింతల కుంట..

## కంపు వాసనతో.భరించలేక కాలనీవాసులు.

## సానిస్ట్రేషన్ విభాగం ఏమైనాట్లు పారిశుద్ధం పడకేసినట్లేనా..?

## ఇంటి పన్నులు కడుతున్నాం మా సమస్యలు పట్టించుకోరా కాలనీవాసుల ఆవేదన..

## కమిషనర్ సాబ్ జర ఇదర్ దేకో..

**మేడ్చల్ అక్షిత బ్యూరో :**

తెలంగాణ లో రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా స్వచ్ఛ సర్వేక్షన్ స్వచ్ఛభారత్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అనేక కార్యక్రమాలు చేపడుతుంటే దుండిగల్ పురపాలక పరిధి లో డి.పోచంపల్లి రహదారికి అనుకోని చింతల కుంట. ఉంది పురపాలక ఏర్పడ్డ క అతి శరవేగంగా.కాలనీలు ఏర్పడ్డాయి ప్రక్కన సాయిబాబా కాలనీ మాధవ రావు కాలనీ నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాలు ఈ కుంట లో వృద్ధాలతో పేరుకుపోతున్న రహదారి ప్రక్కన ఎక్కడ చూసినా ఎక్కడ చెత్త అక్కడనే ఉంది పురపాలక సానిస్టేషన్ విభాగం. మాత్రం ఎటువైపు కన్నెత్తి చూడడం లేదు నిత్యం చుట్టుపక్కల కాలనీవాసులు కంపు దుర్వాసనతో భరించలేకపోతున్నామని వాసనతో అంటు వ్యాధులు మలేరియా దోమలతో డెంగు ప్రభావించే అవకాశం ఉంది. నిత్యం చింతలకుంట రహదారి. గండిమైసమ్మ నుండి దుండిగల్ వరకు రాకపోకలు రద్దీగా ఉంటుంది. రహదారి. పై వెళ్లేవాళ్లు అందులో భాగంగా. వారాంతపు సంతలు కూరగాయలకు ఈ కాలనీవాసులు ఈ రహదారి. వెంటనే వచ్చి కొనుగోలు చేసుకుని పోవాలంటే కంపు దుర్వాసనతో. ముక్కులు మూసుకొని పోవాల్సి వస్తుంది. ఈ కుంట ప్రక్కన కాలనీవాసులు పలుమార్లు స్థానిక తొమ్మిదో వార్డు కౌన్సిలర్. బండారి మహేందర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లిన ఆయన వెంటనే స్పందించి శానిటేషన్ సిబ్బంది వెంటనే వ్యర్థాలు ను తొలగించి దుర్వాసన నుండి కాలనీవాసులకు రోగాల బారిన పడకుండా చూడాలని. కమిషనర్. కు పలుమార్లు చెప్పిన సిబ్బంది మాత్రం పేడిచేవున పెట్టినట్లుగానే ఉందని వాపోయారు. ఏది ఏమైనా కమిషనర్ తో మాట్లాడి వెంటనే వ్యర్థాలు తొలగించి కంపు వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చెల్లించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. కాలనీవాసులు రోగాల బారిన పడకుండా చూడాలని కమిషనర్ కు కోరుతున్నామని అన్నారు..





# కూలడానికి సిద్ధంగా ఉన్న కరెంటు స్తంభం

## మండల కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే పల్లెటూర్లలో ఎలా ఉంటుంది

## పట్టించుకోని విద్యుత్ అధికారులు

## వివరణ కోరగా స్పందించని విద్యుత్ ఏఈ



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆఫీస్ వెనుక బజారులో విద్యుత్ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉన్నది. చిన్నపాటి గాలి దుమారం వస్తేనే ఈ స్ట్రీట్ వరకు కరెంటు పూర్తిగా బంద్ అవుతున్నది. ఈ వీధిలో విద్యుత్ వైర్ల కింద వేప చెట్ల కొమ్మలు నరకకుండా, వేలాడుతున్న వైర్లను సారి చేయకుండా గాలికి వదిలేశారు. దీని ఫలితంగా చిన్నపాటి గాలివీచిన ఫీజులు పడిపోయి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. వారం రోజులలో రెండు రాత్రులు ఈ వీధిలో అంధకారం ఏర్పడినది. విద్యుత్ శాఖలోని కిందిస్థాయి ఉద్యోగులైన జూనియర్ లైన్మెన్ లైన్మెన్ లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. విద్యుత్ ఏఈ విషయానికి వస్తే డిసెంబర్ నెలలో స్తంభం మార్చి కొత్త స్తంభం వేస్తానని ఎకనాలెడ్జిమెంట్ ఇచ్చిన విద్యుత్ ఏఈ కూడా స్పందించడం లేదు. ఈ వీధిలో పశువుల పాకలతో పాటు గడ్డివాములు కూడా ఉన్నాయి. రాత్రి సమయంలో ఈ వీధిలో ప్రజలు ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందో అనే భయంతో బ్రతుకుతున్నారు. మండల కేంద్రం లో టౌన్ ఫీడర్ లోనే ఇలా ఉంటే పల్లెటూర్లలో పరిస్థితి ఎలా ఉంటుందో క్లుప్తంగా అర్ధమవుతుంది. ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి, ఈ సమస్యను పరిష్కరించాలని గరిడేపల్లి మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# ఊరికి ఉపకారి కోడూరు శివకుమార్ గౌడ్...!

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన శివకుమార్ గౌడ్....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఆయనో సామాజిక వేత్త... తన ఊరికి ఏమైనా చేయాలనుకున్నాడు... ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని అనుకున్నాడు...గత కొన్ని రోజులుగా బచ్చన్నపేట మండలంలోని తన సొంత గ్రామమైన కొన్నె లో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి ఏ ఆపద వచ్చిన అన్న నేనున్నా అంటూ ఆదుకుంటుంటాడు... పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు, లేదా 5000 రూపాయ లో 10000 రూపాయలో కానుకగా సమర్పిస్తుంటాడు... కొన్ని



గ్రామంలో పేదింటి వారు ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలకు 5000/- లేదా 10000/- ఆనవాయితీగా అందజేస్తుంటాడు...కోడూరు శివకుమార్ గౌడ్ . మంగళవారం బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో యాట వెంకటమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించాడు. కోడూరు శివకుమార్ గౌడ్ చేస్తున్న ఆర్థిక సహాయానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు... వెంకటమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో తాటికొండ నరసింహ చారి, బిక్షపతి, పిట్టల బాలరాజు, యాట సత్తయ్య ,కురాము వెంకటయ్య , గొట్టి రవి, కొంక కనకయ్య శ్రీకాంత్, యాట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి మొర్రి గీతాంశ మొదటి పుట్టినరోజు వేడుకలో బేరి రామచందర్ యాదవ్

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి...**

అరె మైసమ్మ దేవాలయం కళామందిర్ టెంపుల్ ఆకాష్ ఫంక్షన్ హాల్ లో శ్రీమతి శ్రీ మొర్రి మహేశ్వరి - మొర్రి శ్రీనివాస్ దంపతుల కుమారుడు చిరంజీవి మొర్రి గీతాంశ్ మొదటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ తన మిత్ర బృందంతో పాల్గొని చిరంజీవి మొర్రి గీతాంశ్ ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విజయాలను సాధించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, గ్రామాన, రాష్ట్రాన, దేశాన నీ ఉనికిని చాటుకోవాలని మొర్రి వంశానికి చక్కని పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి అధ్యక్షులు అందెల సత్యనారాయణ యాదవ్, మిట్ట కంకల్ గ్రామ మాజీ సర్పంచ్ మొర్రి శ్యాం కుమార్, పెదనాయన మొర్రి లింగం, కాంతు, పాటు మొర్రి పోశయ్య, మొర్రి పెద్ద బండయ్య, చిన్న బండయ్య అనిల్, కొన్నింటి లక్మయ్య, మల్లేష్ , సిహెచ్ కాంతయ్య, యువజన విభాగం అధ్యక్షులు రావుల గోపాల్, రావుల రమేష్, అర్జునయ్య, నందమయ్య, సిహెచ్ శేఖర్, బేరి శ్రీకాంత్ యాదవ్, మిద్దె గూడెం శివ, మీదే గూడెం ప్రవీణ్, మొర్రి శ్రీనివాస్, గ్రామ పెద్దలు యువజన నాయకులు బంధుమిత్రులు మిగతా పెద్దలు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయించిన నారాయణఖేడ్ ఆర్డీఓ పై చర్యతీసుకోవాలి

## - టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల కమిటీ డిమాండ్



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనలప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) తీవ్రంగా ఖండిస్తున్నది. ఆర్డీఓ పోలీసులపై చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది.రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని పిఓ ఎపిఓ లకు రోజుకు రూ 600 ఒపిఓ లకు రూ 400 రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం. 61 ని ఈ నెల 11 న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజకవర్గం పరిధిలో ని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో పిఓ ఎపిఓలకు రూ 3150 లు చెల్లించగా నారాయణఖేడ్ లో 2400 మాత్రమే ఇచ్చారు. ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు.నిబంధనలను పాటించకుండా ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీఓ పోలీసులపై చర్య తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సిలివేరు నారాయణ, జంపాల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.

# సీబీఎస్ఈ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన శాన్ మారియా...

## సీబీఎస్ఈ ఫలితాల్లో జిల్లాలో సాన్ మారియాదే అగ్రస్థానం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లాలోని సాన్ మారియా సినియర్ సెకండరీ పాఠశాలకు చెందిన ఎల్. రాఘువర్షిణీ సీ బీ ఎస్ సి పదవ తరగతి ఉత్తీర్ణత లో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించారు. ఈ ఫలితాల్లో విద్యార్థులు 100 % ఉత్తీర్ణిత సాధించారు. పాఠశాల రెండవ ర్యాంకు యం.సాత్విక మూడవ ర్యాంకు యం.ఐశ్వర్య ఉత్తిర్ణత సాంధించారు. ఈ ఫలితాల్లో ఉత్తిర్ణత సాధించిన విద్యార్థి ,విద్యార్తులను పాఠశాల డైరెక్టర్ తుమ్మ జగన్ మోహన్ రెడ్డి - నీరజ, పాఠశాల ప్రిన్సిపాల్ . ఆంథోని మేనేజర్ బి.మధు, కో- ఆడినేటర్లు పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ విజయానికి సహచరించిన తల్లితండ్రులకు అభినందనలు తెలియ చేశారు.



# మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

## - ఎమ్మెల్యే వేముల వీరేశం

## కేసీఆర్ వందల కేసులు నా మీద పెట్టించిండ నేను ఏ రోజు భయపడలేదు

## - తీన్మార్ మల్లన్న



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మరియు నల్గొండ,ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హాజరయ్యారుఈ కార్యక్రమనికి ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ సంఘాల నాయకులు,పట్టభద్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఈనాటి నల్గొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎంమ్మెల్సి అభ్యర్థిగా బరిలో ఉంటున్న తీన్మార్ మల్లన్న కి స్వాగతం సుస్వాగతం తెలియజేస్తూ మొట్టమొదటిగా మన నియోజకవర్గం నుండి ఈ మీటింగ్ ఏర్పాటు చేసి మన అందరి ఆశీర్వాదం మల్లన్నకి ఇచ్చి మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించుకోవడం కోసం ఈ ప్రోగ్రాం మనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందిమీరందరూ ఒకసారి చప్పట్ల ద్వారా మల్లన్నని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరుకుంటూఈ వేదిక మీద ఉన్న పెద్దలందరికి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకి వేదిక ముందు ఉన్న నాయకులకి పేరు పేరున నమస్కారాలు తెలియజేస్తూమల్లన్నకు మద్దతు ఇవ్వడానికి ఇక్కడికి వచ్చిన డి టీ ఎఫ్, పి ఆర్ టీ యు, టీ పి టీ ఎఫ్ సంఘాల నాయకులు రావడం జరిగింది,వాళ్ళందరూ మల్లన్నను మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తునందుకు వాళ్ళందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా..ఈరోజు ముఖ్యంగా మల్లన్నకు ఎందుకు ఓటు వెయ్యాలి అన్నదానికి నేను సమాధానం చెప్త.మల్లన్న చట్ట సభలకు పోవాలి.నేను మొన్న ఒక యూట్యూబ్ లో చూసిన ఏంత సిల్లి గా ఏంత చిల్లర గా మాట్లడుతుండంటే ఒక వ్యక్తి దాదాపు సెంచరీ కి నియరెస్టు గా కేసులు పెట్టుకొని తెలంగా ణలో నడుస్తున్న నియంతృత్వ పాలనను, నియంత పాలనను గద్దె దించేవరకు ఎన్ని కేసుల్కైనా ఎన్నిసార్లు జ్కెలుకైన చివరికి తెలంగాణ ప్రజల కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాణంగా పెడతా కానీ ఆ దొర కి తలవంచ అని ఆ దొరని దించడమే లక్ష్యం అని కొట్లడిన వ్యక్తి తీన్మార్ మల్లన్నతీన్మార్ మల్లన్న అలా కొట్లడిరడు కాబట్టే తెలంగాణ ప్రజలను చ్కెతన్య వంతులను చేసిండు కాబట్టే,తెలంగాణ ప్రజలకి వాస్తవాలు చుయించిండు కాబట్టే,తెలంగాణ ప్రజలకు సత్యాలు చెప్పిండు కాబట్టే, ఆ సత్యాలను వాస్తవాలను నమ్మి ఈరోజు కాంగ్రెస్ పార్టీని విశ్వసించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అనే సత్యాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్న %నేను చాలామంది జర్నలిస్టులను చూసిన,నాకు చాలా మంది జర్నలిస్టులు ప్రెండ్స్ ఉన్నారు.ఏక్కడనో ఒక్క దగ్గర కుటుంబమో పిల్లలో ఆస్తి అంతస్తో అడ్డువచ్చి కొద్దిగా తగ్గడానికి అవకాశం ఉంది.కానీ మల్లన్న తో నాకు అంతకుముందు పరిచయం లేకున్నా చాలా గర్వపడే వాడిని ఒక నిఖార్సయిన జర్నలిస్టు గా ఒక ప్రభుత్వాన్ని గద్దె దింపుత అని ఛాలెంజ్ చేసిన దమ్మున్న మొగోడు మల్లన్నఒక కమిట్మెంట్ ఉంటే ఒక నిబద్ధత ఉంటే ఒక నిఖార్సయిన వ్యక్తిగా ఎద్కైనా సాధించవచ్చు అని మల్లన్న ను చూస్తే తెలుస్తుందిఆరోజు ఉన్నటువంటి ప్రభుత్వం ఆరోజు ఉన్న ధనం,ఆరోజు ఉన్నటువంటి అధికార భలం నాతో సహా ఏ ఒక్కరూ సపోర్ట్ చెయ్యకున్న ప్రజల బలంతోని చువుకున్న వాళ్ళ బలంతోని ,ఆలోచించే వాళ్ళ మద్దతు తొని కొద్దిలో మిస్ అయ్యింది.కానీ న్కెతికమైన గెలుపైన కూడా గెలుపు స్వీకరించలేదు ఓటమి అనే గుణపాఠం నుండి గెలుపు అనే మెట్టు వైపు పరుగెడుత అని బయల్దేరిన వ్యక్తి మన మల్లన్ననల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాలో మనకి తెలిసిన ప్రతి ఒక్కరికీ పోన్ చేసి మన అభ్యర్థి తీన్మార్ మల్లన్న కి మద్దతుగా నిలబడవలసిన బాధ్యత మనందరి మీద ఉందిమల్లన్న వాయిస్ చట్ట సభల్లో ఉంటే అది సామాన్యుని వాయిస్ ప్రజల వాయిస్ ,నీతి వైపు ధర్మం వైపు మాట్లాడిన గొంతుక చట్ట సభల్లో ఉంచవలసిన అవసరం మన మీద ఉంది.నిన్న జరిగిన ఎన్నికలలో చూసినం బీఆర్ఎస్ బీజేపీ రెండు కలిసిపోయినాయి.ఈ రెండు పార్టీలు వేరు కాదు అని నిన్న ఎన్నికలలో తేలిపోయింది..

# 64.93 శాతం ఓటింగ్ నమోదు చేయడం పట్ల హర్షం



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో జరిగిన లోక్ సభ ఎన్నికలలో ఓటర్లు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కు వినియోగించుకుని 64.93 శాతం ఓటింగ్ నమోదు చేయడం పట్ల సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్, అన్ని జిల్లాల కలెక్టర్లతో , ఎన్నికల అధికారులు సహకారంతో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేశారని చెప్పారు. శాంతి భద్రతలు పరిరక్షణలో, ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్ర డీజీపీ రావిగుప్త, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలు , అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిల కృషి అభినందనీయం అని చెప్పారు. రాష్ట్రంలో అత్యధికంగా బోనగిరి నియోజకవర్గంలో 76.47 శాతం ఓటింగ్ నమోదు అయిందని వివరించారు. ఖమ్మంలో 75.19 శాతం, జహీరాబాద్ లో 74.54 శాతం, మెదక్ 74.38 శాతం, నల్గొండ 73.78 శాతం, అదిలాబాద్ 72.96 శాతం, కరీంనగర్ 72.33 శాతం, మహబూబ్ నగర్ 71.54 శాతం, నిజామాబాద్ 71.50 శాతం, మహబూభా భాధ్ లో 70.68 శాతం, నాగర్ కర్నూల్ 68.86 శాతం, వరంగల్ 68.29 శాతం, పెద్దపల్లి 67.88 శాతం ఓటింగ్ నమోదు అయిందని తెలిపారు. ఓటింగ్ శాతం తక్కువగా చేవెళ్ల లో 55.45శాతం, మల్కాజిగిరి 50.12 శాతం, సికింద్రాబాద్ 48.11శాతం, హైదరాబాద్ లో 46.08 శాతం ఓటింగ్ నమోదు అయిందని వివరించారు. ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్లు, ఎస్పి లు, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ వంటి స్వచ్ఛంధ సంస్థలు ఓటింగ్ శాతం పెంచేందుకు కృషిచేసినట్లు తెలిపారు. తమ సంస్థ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో భొనగిరి నియోజక వర్గం లోని నార్కెట్ పల్లి, చౌటుప్పల్, రామన్నపేట, చండూరు మండలాలలో ఓటరు చైతన్య అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషించేసినట్లు తెలిపారు. దీంతో పాటు హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో ఓటరు చైతన్య సదస్సులు, ర్యాలీలు, చర్చావేదికలు, ప్రతిజ్ఞలు చేయించి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి తదితర ప్రాంతాలలో ఓటింగ్ శాతం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలో జరిగే ఏ ఎన్నికలలో నైనా ఓటర్లు ఓటుకు విలువ ఇచ్చి స్వచ్ఛందంగా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి రావాలని సూచించారు. ప్రతి ఓటు విలువైనదని ఓటర్లు ఓటు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ఓటు హక్కు వినియోగించు కోవాలని కోరారు. మొత్తం మీద ఎన్నికలలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ కు, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డీజీపీ రవిగుప్త, అన్ని జిల్లాల కలెక్టర్లు ఎన్నికల అప్ అధికారులకు, ఎస్పి లకు, ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న సిబ్బందికి, ఓటర్లకు కృత్ఞతలు తెలిపారు.

# భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు.. బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్....

## జనగామ జిల్లా ప్రబారి లింగాల హరికృష్ణ గౌడ్...

## జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఆదేశానుసారం ప్రచారం ప్రారంభం నుండి అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు పని చేసిన బూత్ కమిటీ, గ్రామ కమిటీ, మండల కమిటీ, అన్ని వర్గాల బిజెపి శ్రేణులకు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాం. జనగామ బిజెపి జిల్లా ఇన్చార్జి లింగాల హరికృష్ణ గౌడ్, బిజెపి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప,రామ్మోహన్ గౌడ్, బచ్చన్నపేట మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, బంగారు మహేష్, గుండు శ్రీనివాస్, సిద్ధిరాములు,కందుకూరి నవీన్ గౌడ్,మినులాపురం జలంధర్,యాదన్న పరంధామ గౌడ్, దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, పురాణం రాంబాబు, కొత్త శ్రీనివాస్గౌడు,కక్కెర్ల గణేష్ గౌడ్,కక్కర్ల చంద్ర గౌడ్,ఉట్కూరు కిషన్ గౌడ్,మల్లం బాలుగౌడ్,బైరగోని రమేష్ గౌడ్,అంబాల రాములు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# దొంగలు బాబోయ్ దొంగలు....

## సెల్ ఫోన్లు, పర్సులు, బైకులు మాయం
## పట్టించుకోని అధికారులు
## సీ సీ కెమెరాలు, పోలీసు ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని ప్రయాణికుల డిమాండ్

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

నిత్యం ముప్పై నుంచి నలభై వేల మంది ప్రయాణికులతో నిండి ఉండే భువనగిరి బస్ స్టేషన్లో దొంగల బెడద రోజు రోజుకు పెరిగి పోతుంది. నూతనంగా ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం తో మహిళల రద్దీ ఎక్కువ అవడంతో దొంగలు, తమ పనిని సులువుగా చేసుకుంటూ పోతున్నారు. గత మూడు నెలల కాలంలోనే ముప్పై కి పైగా దొంగ తనాలు కేవలం భువనగిరి బస్ స్టేషన్ లోనే జరిగాయని తెలుస్తోంది. చాలా మంది బాధితులు పోలీసులకు పిర్యాదు చేయకుండానే వెళుతున్నారు. ప్రధానంగా పోలీసు స్టేషన్ అందుబాటులో లేకపోవడం, పిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకుంటారనే నమ్మకం లేకపోవడం, బస్ స్టేషన్ లో పోలీస్ ఔట్ పోస్ట్ లేకపోవడం వల్ల బాధితుల పిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారు. అద్దెల రూపంలో ప్రతి నెల పది లక్షల రూపాయిల ఆదాయం ఉన్నా, ఆర్టీసీ అధికారులు కనీసం ఇద్దరు హోం గార్డులను నియమించుకునే స్థితిలో లేరంటే, ప్రయాణికుల


భువనగిరి బస్ స్టేషన్.

పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం అవుతుంది. జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్ స్టేషన్ లో కేవలం ఒకే ఒక్క సీ సీ కెమెరా ఉండడం, అది కూడా పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం గమనార్హం.

### ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగు పరచాలి
### కొడారి వెంకటేష్ వినియోగదారులు సంఘం జిల్లా అధ్యక్షుడు



భువనగిరి బస్ స్టేషన్ లో తగినన్ని సీసీ కెమెరాలు, పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి దొంగల బారినుండి ప్రయాణికులను రక్షించాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. భువనగిరి బస్ స్టేషన్ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రైవేటు వాహనాలు, ముఖ్యంగా ఆటోలు లోనికి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే యువకుని దుర్మరణం

## -సిపిఐ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల రాస్తారోకో

**చేర్యాల,మే14 అక్షిత ప్రతినిధి:**

### రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు

మృతి చెందాడని ఆరోపిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యుల రాస్తారోకో చేపట్టిన సంఘటన మంగళవారం చేర్యాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన మహమ్మద్ యాకుబ్ పాషా(29) వృత్తి రీత్యా లారీ డ్రైవరుగా పనిచేస్తున్నాడు. గత రాత్రి చేర్యాల నుండి సిద్దిపేటకు బైక్ పై వెళ్తుండగా తాడూరు క్రాసింగ్ వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు జరుగుతుండగా రోడ్డు కాంట్రాక్టర్ ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో బైక్ అదుపు తప్పి కల్వర్టుకు ఢీకొట్టడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులు,లారీ డ్రైవర్లు మద్దతు తెలుపుతూ



చేర్యాల ప్రధాన రహదారిపై గంట పాటు బైటాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అందె అశోక్ మాట్లాడుతూ రోడ్డు మరమ్మత్తు పనులలో భాగంగా కాంట్రాక్టర్ ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతోనే యువకుడు మహమ్మద్ యాకుబ్ పాషా మృతి చెందినట్లు తెలిపారు. గతంలో కూడా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పలువురు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ప్రాణాలు కోల్పోయిన మహమ్మద్ యాకూబ్ పాషా కు భార్య ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ కుటుంబానికి రోడ్డు కాంట్రాక్టర్, ప్రాజెక్ట్ మేనేజర్ 15లక్షల రూ. ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

# దాన్యం కొనుగోలు వేగవంతం కాకపోవడంతో హమాలీలకు కూలీ గిట్టడం లేదు

## హమాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూడిద భిక్షం



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

వ్యవసాయ మార్కెట్లలో దాన్యం లోడ్ వేగవంతం కాకపోవడంతో హమాలీకు రోజూ కనీస కూలీ పడటంలేదని,పడిగాపులు కాయాల్సివస్తుందని హమాలీ యూనియన్ (సిఐటీయు) జిల్లా ఉపాధ్యక్షుడు భూడిద భిక్షం ఆవేదన వ్యక్తం చేశారు. మునిపంపుల ఐకేపి కేంద్రంలో హమాలీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ మూడు రోజులకు ఒక లారీ వస్తుండటంతో హమాలీ కార్మికులకు దినసరి కూలీ సరిగ్గా పడక కుటుంబ పోషణ భారమవుతుంది. వేరే పనికి వెళ్ళలేక హమాలీ పని చేయలేక కూలీలు సతమతమవుతున్నారు. రైస్ మిల్లుల కేటాయింపులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు సూరెపల్లి లక్ష్మయ్య,వస్తుప్పల ఎల్లయ్య,భూడిద ఎల్లయ్య,బందారు రాములు,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి

సగరుల కులదైవం శ్రీ భగీరథ మహర్షుల వారి జయంతి సందర్భంగా మంగళవారం సగరుల సంఘ సభ్యుల కోరిక



మేరకు ఆటో నగర్ హరిణ వనస్థలి పార్కు నందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు సీనియర్ భారస పార్టీ నాయకులు భాస్కర్ సాగర్ హాజరయ్యారు .దానిలో బాగంగా శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఇట్టి కార్యక్రమంలో సగర సంఘ సభ్యులు లక్ష్మీ నారాయణ, శ్రీను,రాఘవ, నాగరాజు, చిన్న,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ సిలబస్ ఉత్తీర్ణతలో సత్తా చాటిన క్షత్రియ పాఠశాల

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ సెంట్రల్ సిలబస్ పదవ తరగతి ఫలితాలలో క్షత్రియ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 97% ఉత్తీర్ణతను పాఠశాల సాధించింది. పాఠశాలలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించిన విద్యార్థులుగా వెలుమల శ్రీశాంత్ 89%, మైలారం వర్షిత్ రెడ్డి, 84%, దుబ్బాక మధురిమ 82%, కొండం వేదశ్రీ 80% ఇలామరెన్నో ఉత్తీర్ణత శాతాన్ని క్షత్రియ విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా క్షత్రియ విద్యాసంస్థల సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్, కోశాధికారి అల్జాపూర్ గంగాధర్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి నరసింహ స్వామి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. డిసెంబర్ నుండి ఫైనల్ పరీక్షల వరకు 62 రోజుల పాటు నిరంతరంగా నిర్వహించబడిన ఇంటెన్సివ్ కోచింగ్ లో ప్రతి పాఠంలో నుండి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించి, చదివించడం జరిగిందని ప్రిన్సిపల్ పి.లక్ష్మి నరసింహస్వామి అన్నారు. క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్, తమ సందేశంలో, సిబిఎస్ఇ పదవతరగతి లోఈఫలితాలు రావడం మామూలు విషయం కాదని పేర్కొన్నారు.ఇంతటి ఘనత సాధించిన విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దళితబిడ్డకు ప్రాణం పోసిన నీలిమ హాస్పిటల్....

### రూ.20 లక్షల వైద్యం ఉచితంగా అందించిన జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

చేతిలో చిల్లి గవ్వలేదు..కనీసం హాస్పిటల్ ఖర్చులకు కూడా డబ్బులు లేవు. అయితేనేం మన రాజేశ్వర్రుడు న్నాడు కథా అనే ధీమా వారిలో ఉంది. మెదడుకు సంబంధించిన వ్యాధితో జనగామ నియోజవర్గ పరిధి బచ్చన్నపేట గ్రామానికి చెందిన ఓ నిరుపేద దళిత బిడ్డ కొన్నేళ్లుగా బాధ పడుతున్నాడు. విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. వివరాలు తెలుసుకున్న పల్లా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే బాధితుడిని నీలిమ హాస్పిటల్ తీసుకెళ్లమని పురమాయించారు. సమాచారం అందుకున్న సిబ్బంది ఆ దళిత బిడ్డకు అన్ని రకాల పరీక్షలను ఉచితంగా చేశారు. దాదాపు రూ.20 లక్షల ఖర్చు అయ్యే బ్రెయిన్ సర్జరీని నీలిమ హాస్పిటల్ వైద్యులు ఉచితంగా అందజేశారు. దీంతో బాధిత కుటుంబం ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సార్ ఆ రాజరాజేశ్వ రుడి లెక్క ఆదుకున్నాడని, వారికి తమ కుటుంబం రుణపడి ఉంటామని తెలిపారు.

# దాన్యం కొనుగోలును పూర్తి చేయాలి

### అధికార యంత్రాంగం రైతుల పట్ల మొద్దు నిద్ర వీడాలి

### సమస్య పరిష్కరించకుంటే రైతాంగంతో ఆందోళన చెస్తాం

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండల వ్యాప్తంగా మార్కెట్ కేంద్రాల్లో దాన్యం కొనుగోలునూ వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని,అధికార యణత్రాంగం నిర్లక్ష్యం విడనాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారూ. మండల కేంద్రంలో రైతు సంఘం సమావేశంలో మాట్లాడుతూ మార్కెట్లలో దాన్యం పోసి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ యాబై శాతం దాన్యం కొనుగోలు జరగలేదు. మండల వ్యాప్తంగా 26 కెంద్రాల్లో ఐదు లక్షల బస్తాలు మాత్రమే తూకం జరిగింది ఇంకా ఆరు లక్షల బస్తాలు వానకు నాని,ఎండకు ఎండి పోతున్నాయి. దిక్కు తోచని స్థితిలో రైతాంగం ఉందన్నారు. నెలల తరబడి రైతులు రాసుల కావలి కాయాల్సివస్తుంది. దీంతో పట్టాల కిరాయి అధిక ఆర్థిక భారం అవుతోంది. ఇప్పటికే కత్తెర సీజన్ ప్రారంభమయి దున్నకాలు ప్రారంభించారు. మూడు రోజులైనా ఒక్క లారీ నిణడకపోవడంతో ఇంకా నెల రోజులైనా దాన్యం కొనుగోలు పూర్తి కాదు.మండల పరిసర ప్రాంతంలో రైస్ మిల్లుల కొనుగోలు పరిది అయిపోగానే వేరే మిల్లులను అలాట్ చేసి తరలించే ప్రయత్నం ప్రభుత్వ యంత్రాంగం చేయడంలేదు. ప్రతీ కేంద్రానికి రోజుకు రెండు లారీలు లోడ్ చేసి 24 గంటల్లో అన్ లోడ్ చేయాలి.రెండు రోజుల్లో కొనుగోలును యుద్ధ ప్రాతిపథికన పూర్తి చేయడం కోసం ప్రభుత్వ అధికారులు చొరవ చూపకపోతే రైతులతో మండల కేంద్రంలో ఆందోళన నిర్వహి స్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య,సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,నాయకులు వనం ఉపేందర్,రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్,బోయిన ఆనంద్,కందుల హనుమంతు ,బల్గూరి అంజయ్య,కల్లూరి నగేష్, బావండ్లపల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన లక్ష్మీనారాయణల కళ్యాణోత్సవం

### – వదువరుల తరపున కార్యదర్శి, ఉపాధ్యక్షుడు

### – ఉత్సవ మూర్తులకు పల్లకి సేవ..

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్ పట్టణంలోని చిన్న బజార్ లో గల లక్ష్మీనారాయణ మందిరంలో లక్ష్మీనారాయణుల కళ్యానోత్సవాన్ని క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. పండితులు సత్యం పంతులు, వెంకన్న పంతులు, మహాలక్ష్మి పంతులు



వేద మంత్రోత్సవాల మధ్య కళ్యాణం కమనీయంగా రమణీయంగా సాగింది. ఈ కళ్యాణోత్సవంలో ఖాందేష్ శ్రీనివాస్, కౌన్సిలర్ సంగీత ఖాందేష్, కోశాధికారి వైద్య సంజయ్, ఉపాధ్యక్షులు గటడి కిషన్,డీకే శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు హజారి రమేష్, బదాం రాజేందర్, షికారి శ్రీనివాస్, సంతని విజయ్, సర్వసమాజ్ ఉపాధ్యక్షుడు వైద్య రవీందర్, కార్యదర్శి కర్తన్ దినేష్, యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పుతే సంతోష్, దుమానీ నీరజ్, క్షత్రియ సమాజ్, యువజన సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

### – మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి

### – చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు నకిరేకల్ పట్టణంలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు హాజరయ్యారు. ఈ సమావేశానికి కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను కలసి శాలువాతో సన్మానించి, ఎమ్మెల్సీ హా గెలుపు కై కృషి చేస్తామని తెలిపారు. తీన్మార్ మల్లన్న కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు బక్కులు, కడారి దేవుడు, బొడ్డుపల్లి లింగయ్య, గోషిక వెంకటేష్, ఎండీ హిమామ్, రాపోలు శ్రీకాంత్, మేడి అంజి, బి.ఎన్. యాదవ్, రాపోలు నాగరాజు, గుర్రం లక్ష్మణ్, కడారి అభి, జెల్ల శ్రీనివాస్, ఎండీ. మోహిన్, జెల్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

